# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 139 పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం- 25 - మే - 2025


## కేరళకు తొలకరి పలకరింత
# ముందుగా వచ్చేసిన నైరుతి



- 16 ఏళ్ల తర్వాత తొలిసారి ముందస్తురాక
- రాబోయే అయిదు రోజుల్లో ఏపీ, తెలంగాణలో వర్షాలు
- అప్పుడే రెండు రాష్ట్రాల్లో చల్లబడుతున్న వాతావరణం
- తమ అంచనాలు తప్పాయంటున్న నిపుణులు

హైదరాబాద్ : కొద్ది రోజులుగా ఉగ్ర భానుడి ప్రతాపంతో అల్లాడుతున్న దేశ ప్రజలకు చల్లని కబురు అందింది.. దేశానికి అత్యధికంగా వర్షపాతానిచ్చే

## నీతి ఆయోగ్ సమావేశంలో ఆ విషయాన్ని
# నొక్కి చెప్పిన రేవంత్..




మిగతాది 2లో

హైదరాబాద్: భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ముందుకు సాగుతున్న ప్రస్తుత సమయంలో కేంద్ర రాష్ట్రాల మధ్య మరింత సమన్వయం, సహకారం, సమాఖ్య స్ఫూర్తి అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్రాలను కేవలం ప్రయోగశాలలుగా మాత్రమే కాకుండా జాతీయ వృద్ధికి అవసరమైన చోదక శక్తిగా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. సహకార ఫెడరలిజమ్ శక్తిని వినియోగించి సమానత్వం, న్యాయం, శ్రేయస్సుతో పాటు అందరికీ సమాన అవకాశాలు అందించే భారతదేశాన్ని

- న్యాయం, శ్రేయస్సుతో పాటు అందరికీ సమాన అవకాశాలు అందించే భారతదేశాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు.
- రాష్ట్రంలో చేపట్టిన అనేకానేక కార్యక్రమాలను సమగ్రంగా వివరించి
- అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు ఆర్థిక చేయూతను
- "పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటనను
- తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండించారు.

నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ 10 వ సమావేశంలో సీఎం రేవంత్ పాల్గొని మాట్లాడారు. దేశ సమగ్రాభివృద్ధి, తెలంగాణ పునర్నిర్మాణానికి అనుసరిస్తున్న విధివిధానాలు, భవిష్యత్తు లక్ష్యాలను సమగ్రంగా వివరించారు. తెలంగాణ రైజింగ్‌తో ప్రగతి పథంలో ముందుకు సాగుతున్న తెలంగాణ మాడల్‌ను సమావేశంలో ఆవిష్కరించారు.

## అందరికీ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే
# ప్రభుత్వం లక్ష్యం



- గడిచిన 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క విద్యుత్ ప్రాజెక్టు కూడా నిర్మించలేదని స్పష్టం
- గడిచిన 10 ఏళ్లలో రాష్ట్రానికి ఏమీ చేయకుండా ప్రభుత్వ ఆదాయాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేశారని విమర్శించారు.
- రాష్ట్రంలో ప్రతి రూపాయిని పోగేసి ప్రజలకు పంచుతామని
- 90 లక్షల కుటుంబాల పేదలకు సన్నబియ్యం ను ప్రభుత్వం అందజేస్తుందన్నారు.

## కవిత చెప్పిన దెయ్యం
# ఆయనే..



- అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ నడుస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు.
- రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి కేటీఆర్‌కు లేదని తెలిపారు.
- కాళేశ్వరం కూలిపోయినప్పుడు అధికారంలో ఉంది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు.

హైదరాబాద్, మే 24: తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ తీవ్ర దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు కవిత రాసిన లేఖపై అధికార పార్టీ నేతలు స్పందిస్తూ.. ఇదంతా డ్రామా అంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే కాంగ్రెస్‌పై కేటీఆర్ చేస్తున్న ఆరోపణలపై కూడా మండిపడుతున్నారు. తాజాగా బీఆర్ఎస్‌లో కలకలం సృష్టిస్తున్న కవిత లేఖ, కేటీఆర్ కామెంట్స్‌పై మంత్రి సీతక్క స్పందించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## ప్రతిపక్ష ముఖ్యమంత్రులతో టీ తాగుతూ
# ప్రధాని మోడీ ముచ్చట్లు..
## నవ్వులే.. నవ్వులు..!

ఢిల్లీ :ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్ కి సంబంధించి కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది. జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫోటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీవలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు అనిపించింది.



మిగతాది 2లో

అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్

## ఇక వానలే
# వానలు



- దాదాపు 16 ఏళ్ల తరువాత నైరుతి రుతుపవనాలు ముందుగానే కేరళ తీరాన్ని తాకాయి.
- ఏపీలో జూన్‌లోనే విస్తారంగా వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.
- గతంలో 2009వ సంవత్సరం మే 23న ఇలానే ముందుగానే ప్రవేశించినట్లు ఏపీ విపత్తుల

అమరావతి, మే 24: నైరుతి రుతుపవనాలకు సంబంధించి ఐఎండీ గుడ్‌న్యూస్ చెప్పింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు

## మయన్మార్ తీరంలో రెండు ఓడలు
# మునిగి ఘోర ప్రమాదం



- 427 మంది రోహింగ్యాలు మరణించినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా
- మే 9, 10 తేదీల్లో ఈ విషాద ఘటనలు
- ఇది సముద్రంలో జరిగిన అత్యంత దారుణమైన ఘటనగా ఐరాస ఆందోళన
- మయన్మార్‌లోని పరిస్థితుల వల్లే రోహింగ్యాల ప్రమాదకర వలసలు
- ప్రాణాలతో బయటపడ్డ కొద్దిమంది, మిగిలిన వారి కోసం గాలింపు

మయన్మార్ తీర ప్రాంతంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. రోహింగ్యా శరణార్థులతో వెళ్తున్న రెండు ఓడలు మునిగిపోయాయి. ఈ ఘోర దుర్ఘటనల్లో

# టాలీవుడ్‌కు పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్..
## 'రిటర్న్ గిఫ్ట్' తప్పదంటూ వ్యాఖ్య!



- ఏపీ ప్రభుత్వం పట్ల సినీ పెద్దలకు కృతజ్ఞత లేదని పవన్ కల్యాణ్ ఆవేదన
- ముఖ్యమంత్రిని కలవకపోవడంపై డిప్యూటీ సీఎం అసంతృప్తి
- గత ప్రభుత్వ వేధింపులు మరిచారంటూ చురకలు
- వ్యక్తిగత టికెట్ ధరల వినతులు ఇక కుదరవని స్పష్టీకరణ

అమరావతి : తెలుగు చలనచిత్ర పరిశ్రమ పెద్దల వైఖరిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా, కనీసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసేందుకు కూడా సినీ ప్రముఖులు ముందుకు రాకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం సినీ రంగాన్ని, అగ్ర నటులను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేసిందో అప్పుడే మరిచిపోయారా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం వ్యక్తులను కాకుండా, పరిశ్రమ అభివృద్ధిని మాత్రమే దృష్టిలో ఉంచుకుంటుందని స్పష్టం చేశారు. సినీ పరిశ్రమ నుంచి అందిన ఈ 'రిటర్న్ గిఫ్ట్'ను తగిన రీతిలోనే స్వీకరిస్తానని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే జూన్ 1 నుంచి థియేటర్లు మూసి వేస్తామంటూ ఇటీవల ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు చేసిన హెచ్చరికలు, ఆ తర్వాత ఫిల్మ్ ఛాంబర్‌లో జరిగిన చర్చల అనంతరం అలాంటిదేమీ లేదని ప్రకటించిన పరిణామాల నేపథ్యంలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

### గత ప్రభుత్వ ఇబ్బందులు మర్చిపోయారా?

"ఆంధ్రప్రదేశ్‌లో సినిమా పరిశ్రమను అభివృద్ధి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తే
# ఏ లక్ష్యం కష్టం కాదు: ప్రధాని మోదీ
### ఒక రాష్ట్రం- ఒక ప్రపంచ గమ్యస్థానం అన్న నినాదంతో ముందుకెళ్లాలని మోదీ

- 2027నాటికి వికసిత్ భారత్‌గా అవతరించేందుకు రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలనే థీమ్‌తో నీతి ఆయోగ్ సమావేశం జరిగింది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీం ఇండియా లాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ కష్టం కాదని,
- ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్ష అని ప్రధాని
- ఆపరేషన్ సిందూర్ తర్వాత రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధాని మోదీ మొదటిసారి సమావేశమయ్యారు.




2లో..

ఢిల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీం ఇండియా లాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ కష్టం కాదని, అసాధ్యమనేది ఉండదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం దిల్లీలో జరిగింది. అభివృద్ధి వేగం మరింత పెరగాల్సిన అవసరం ఉందని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 2027నాటికి వికసిత్ భారత్‌గా అవతరించేందుకు రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలనే థీమ్‌తో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ వికసిత్ భారత్ ప్రతి ఒక్కరి లక్ష్యమని నినదించారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే దేశం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్ష అని ప్రధాని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధాని మోదీ మొదటిసారి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి రోడ్ మ్యాప్ గురించి చర్చించారు. దేశంలో పట్టణీకరణ వేగంగా జరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నగరాల నిర్మాణం కోసం కృషి చేయాల్సిన

# ఇక వానలే వానలు

జూన్ మొదటి వారంలో కేరళలోకి ప్రవేశిస్తాయి. కానీ జూన్‌లో రావాల్సిన రుతుపవనాలు ముందుగానే కేరళలో ప్రవేశించినట్లు ప్రకటించింది వాతావరణ శాఖ. ఐఎండీ ప్రకారం నైరుతి రుతుపవనాలు ఈరోజు (శనివారం) కేరళలో ప్రవేశించినట్లు వెల్లడించింది. సాధారణ తేదీ కంటే ఎనిమిది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాయని పేర్కొంది. దాదాపు 16 ఏళ్ల తర్వాత నైరుతి రుతుపవనాలు ముందుగానే కేరళలో ప్రవేశించాయి. గతంలో 2009వ సంవత్సరం మే 23న ఇలానే ముందుగానే ప్రవేశించినట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ఈ ఏడాది ముందుగానే వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక ఎనిమిది రోజుల ముందుగా నైరుతి రుతుపవనాలు వచ్చేసిన తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో రెండు మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. జూన్ రెండో వారంలో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతవారణ శాఖ పేర్కొంది. గడిచిన ఐదు సంవత్సరాల్లో రుతుపవనాలు మే చివరన, లేదా జూన్ మొదటి వారంలో కేరళకు వచ్చాయి. ముఖ్యంగా 2023లో అయితే వారం రోజులు ఆలస్యంగా జూన్ 8న నైరుతి రుతుపనాలు కేరళ తీరాన్ని తాకాయి. కానీ ఈ ఏడాది మాత్రం ఎనిమిది రోజులు ముందుగానే రుతుపవనాలు కేరళను తాకడంతో ఇక రాష్ట్రంలో కూడా జూన్‌లోనే వర్షాలు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతే కాకుండా ఈసారి ముందే నైరుతి రుతుపవనాల రాకతో అత్యధికంగా వర్షాలు పడనున్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తే

# ఏ లక్ష్యం కష్టం కాదు: ప్రధాని మోదీ

అవసరం ఉందన్నారు. ఆవిష్కరణ, స్థిరత్వం అనేది నగరాల అభివృద్ధికి చోదక శక్తులుగా ఉండాలని సూచించారు. రాష్ట్రాలు ప్రపంచ ప్రమాణాల ప్రకారం కనీసం ఒక పర్యాటక గమ్యస్థానాన్ని అభివృద్ధి చేసుకోవాలని మోదీ నిర్దేశించారు. అక్కడ అన్ని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఒక రాష్ట్రం-ఒక ప్రపంచ గమ్యస్థానం అన్న నినాదంతో ముందుకెళ్లాలని మోదీ సూచించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, యోగి ఆదిత్యనాథ్, సుఖ్వీందర్ సింగ్ సుక్కూ, ఎంకే స్టాలిన్, హేమంత్ సోరన్ సహా పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల గవర్నర్లు హాజరయ్యారు. అలాగే, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, రాజ్? నాథ్ సింగ్?తో పాటు నీతి ఆయోగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## టాలీవుడ్‌కు పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్..

# ‘రిటర్న్ గిఫ్ట్’ తప్పదంటూ వ్యాఖ్య!

చేయాలని, ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చూడాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, తెలుగు సినీ రంగంలోని వారికి ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా, ఒక్కసారి కూడా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబును కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సమయంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం ఒక్కసారి కూడా రాలేదు'' అని ఆవేదన వ్యక్తం చేశారు. “అందరూ కలిసి రావాలి అని పిలుపునిచ్చినా సానుకూలంగా స్పందించలేదు. అగ్ర నటులు, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఏ విధంగా ఛీత్కరించిందో అందరూ మర్చిపోయారు. నాటి ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో ఎన్ని ఇబ్బందులు పెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా?” అని ప్రశ్నించారు.

### ఇకపై వ్యక్తిగత విజ్ఞప్తులు కుదరవు

“ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేష్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు ‘అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు’ అని చెప్పాను. అయినా, ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమాలకు టికెట్ ధరలు పెంచమని సినిమాటోగ్రఫీ శాఖకు అర్జీలు ఇస్తూ వచ్చారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూనే ఉంది. మీరు ఇచ్చిన ఈ రిటర్న్ గిఫ్ట్‌ను తగిన విధంగానే స్వీకరిస్తా. ఇక నుంచి వ్యక్తిగత విజ్ఞాపనలు, చర్చలకు తావులేదు. సంబంధిత విభాగం ప్రతినిధులతోనే చర్చిస్తా. వాటినే సంబంధిత విభాగాలకు పంపిస్తా” అని స్పష్టం చేశారు.

### థియేటర్ల నిర్వహణ, సౌకర్యాలపై ఆరా

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సినిమా థియేటర్ల నిర్వహణ, ప్రేక్షకులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంబంధిత శాఖలతో సమీక్షించారు. సినిమా హాళ్లలో తినుబండారాలు, పానీయాల ధరలు అధికంగా ఉండటం, తాగునీటి సదుపాయం సరిగా లేకపోవడం వంటి అంశాలపై ప్రేక్షకుల నుంచి వస్తున్న ఫిర్యాదులపై దృష్టి సారించారు. విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, రాజమహేంద్రవరం, గుంటూరు, కాకినాడ, తిరుపతి తదితర నగరాల్లోని మల్టీప్లెక్సుల నిర్వహణ, టికెట్ ధరలు, ఆహార పదార్థాల ధరలపై కూడా పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. సినిమా రంగంలోని 24 విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని పవన్ కల్యాణ్ యోచిస్తున్నట్లు సమాచారం.

## మయన్మార్ తీరంలో రెండు ఓడలు

# మునిగి ఘోర ప్రమాదం

సుమారు 427 మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని ఐక్యరాజ్య సమితి (ఐరాస) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వార్త నిజమైతే, ఇటీవలి కాలంలో సముద్రంలో జరిగిన అతి పెద్ద విషాదాల్లో ఒకటిగా ఇది నిలిచిపోతుందని ఐరాస పేర్కొంది. ఐక్యరాజ్య సమితి అందించిన ప్రాథమిక సమాచారం ప్రకారం, మే 9వ తేదీన జరిగిన మొదటి ప్రమాదంలో ఒక నౌక మునిగిపోయింది. ఇందులో ప్రయాణిస్తున్న 267 మందిలో కేవలం 66 మంది మాత్రమే ప్రాణాలతో బయటపడి ఉంటారని తెలిపింది. మిగిలిన వారు గల్లంతయ్యారు. ఆ తర్వాత మే 10వ తేదీన మరో నౌక కూడా ఇదే విధంగా ప్రమాదానికి గురైంది. ఈ రెండో నౌకలో ఉన్న వారిలో 21 మంది మాత్రమే సురక్షితంగా ఒడ్డుకు చేరారని సమాచారం. ఈ రెండు ఘటనల్లో కలిపి మొత్తం 427 మంది మరణించి ఉండవచ్చని ఐరాస అంచనా వేస్తోంది. ఈ ప్రమాదాలకు గల కచ్చితమైన కారణాలపై ఐరాసకు అనుబంధంగా పనిచేస్తున్న శరణార్థి విభాగం విశ్లేషణ జరుపుతున్నట్లు సమాచారం. మయన్మార్‌లో నివసించే రోహింగ్యాలు అనేక సంవత్సరాలుగా వివక్షకు, హింసకు గురవుతున్నారు. 2017లో మయన్మార్ సైన్యం చేపట్టిన కఠిన చర్యల కారణంగా లక్షలాది మంది రోహింగ్యాలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌కు వలస వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. అయితే, గత ఏడాది మయన్మార్‌లో సైనిక తిరుగుబాటు జరిగిన అనంతరం, రోహింగ్యాలపై దాడులు, అణచివేత మరింత పెరిగాయని వార్తలు వస్తున్నాయి. దీంతో, బంగ్లాదేశ్‌లోని శిబిరాల్లో ఇప్పటికే కిక్కిరిసిపోయిన జనాభా, అక్కడి దుర్భర పరిస్థితుల కారణంగా అనేకమంది రోహింగ్యాలు ఇతర దేశాలకు వలస వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే, వారు ఏజెంట్ల మాటలు నమ్మి, ప్రమాదకరమైన సముద్ర మార్గాల ద్వారా ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలకు చేరుకోవాలని చూస్తున్నారు. ఇలాంటి ప్రయాణాల్లోనే తరచూ ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.

## ప్రతిపక్ష ముఖ్యమంత్రులతో

# టీ తాగుతూ ప్రధాని మోడీ ముచ్చట్లు..

మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ఈ సమావేశంలో, ప్రధాని మోదీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

## పోలవరం డెడ్ స్టోరేజీ నీటి

# ఎత్తిపోతలపై తెలంగాణ అభ్యంతరం

గోదావరి బోర్డు, పీపీఏకు తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ లేఖ
కేంద్ర జలసంఘం అనుమతులు లేవన్న తెలంగాణ
గోదావరి డెల్టా ప్రయోజనాలకు నష్టమని ఆందోళన
ఏపీని అడ్డుకోవాలని సీడబ్ల్యూసీకి తెలంగాణ విజ్ఞప్తి

పోలవరం ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీ నుంచి నీటి ఎత్తిపోతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్న వార్తలపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ) గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)తో పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ)కి లేఖ రాశారు. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా ఈ లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును చేపట్టాలని చూస్తోందని తెలంగాణ తన లేఖలో ఆరోపించింది. ఈ చర్య వల్ల గోదావరి డెల్టా ఆయకట్టు ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా, పోలవరం ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తోడి వాడుకోవడం అనేది ఎంతమాత్రం సరికాదని స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న ప్రతి నీటిపారుదల ప్రాజెక్టుకు నీటి లభ్యత లేదంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరాలు తెలుపుతోందని, అలాంటిది ఇప్పుడు ఏపీ మాత్రం డెడ్ స్టోరేజీ నుంచి కొత్తగా ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించడం ఎంతవరకు సమంజసమని ఈఎన్‌సీ తన లేఖలో ప్రశ్నించారు. డెడ్ స్టోరేజీ నుంచి నీటిని ఎత్తిపోయడం అనేది సీడబ్ల్యూసీ గతంలో జారీ చేసిన అనుమతులకు కూడా పూర్తిగా విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ విషయంలో కేంద్ర జల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేయకుండా నిరోధించాలని తెలంగాణ డిమాండ్ చేసింది. పోలవరం నుంచి డెడ్ స్టోరేజీ నీటిని ఎత్తిపోసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా చూడాలని కోరింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర జల సంఘం గతంలో ఇచ్చిన అనుమతులకు కూడా ఈ ప్రతిపాదన వ్యతిరేకంగా ఉందని

# కేరళకు తొలకరి పలకరింత ముందుగా వచ్చేసిన నైరుతి

మొదటి పేజి తరువాయి

నైరుతి రుతుపవనాలు శనివారం కేరళలో ప్రవేశించాయి. సాధారణం కంటే ఎనిమిది రోజుల ముందే ఈ రుతుపవనాలు దేశంలోకి వచ్చాయి. దీంతో 2009 తర్వాత దేశంలోకి రుతుపవనాలు ముందుగా ప్రవేశించాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అంటే 16 ఏళ్ల తర్వాత నైరుతి రుతు పవనాలు తమ అంచనాల కంటే ముందుగా వచ్చేశాయని నిపుణులు తెలిపారు. చివరిసారిగా 2001, 2009లో రుతుపవనాలు అనుకున్న సమయం కంటే ముందుగానే కేరళలోకి ప్రవేశించాయి. ఆ రెండేళ్లలో మే 23వ తేదీన కేరళను తాకాయి. సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశిస్తాయి. అయితే.. 1918లో అత్యంత వేగంగా మే 11వ తేదీన కేరళను తాకి రికార్డు సృష్టించాయి. ఆలస్యంగా ప్రారంభమైన రికార్డు 1972లో నమోదైంది. ఆ ఏడాది రుతుపవనాలు జూన్ 18వ తేదీ నాటికి కానీ ప్రారంభం కాలేదు. గత 25ఏళ్లలో 2016లో ఆలస్యంగా రుతుపవనాలు జూన్ 9వ తేదీన కేరళలోకి ప్రవేశించాయి. ఇక.. గతేడాది మే 30వ తేదీన, 2023లో జూన్ 8వ తేదీన, 2022లో మే 29, 2021లో జూన్ 3, 2020లో జూన్ 1, 2019లో జూన్ 8, 2018లో మే 29న నైరుతి రుతుపవనాలు దేశంలో ప్రవేశించాయి. ఈ సారి అన్నింటికంటే వేగంగా కేరళను తాకి 16 ఏళ్ల తర్వాత రికార్డు సృష్టించాయి.

### దక్షిణాది రాష్ట్రాల్లో మారిన వాతావరణం

దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, దక్షిణ కర్నాటక, కొంకణ్, గోవాలో అతి భారీ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. మే 29వ తేదీ వరకు కేరళ, తీరప్రాంత కర్నాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురుగాలులు గంటకు 40-50 కి.మీ వేగంతో వీస్తాయని పేర్కొంది. తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.

### పశ్చిమ రాష్ట్రాల అంచనా

దక్షిణ కొంకణ్ తీరానికి సమీపంలో తూర్పు-మధ్య అరేబియా సముద్రంలో అల్పపీడనం ఏర్పడి మే 24 ప్రారంభంలో రత్నగిరికి వాయువ్యంగా 40 కి.మీ దూరంలో కేంద్రీకృతమవుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఇది తూర్పు వైపునకు కదిలి శనివారం రత్నగిరి, దపోలి మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. మహారాష్ట్ర తీరప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ శుక్రవారం మధ్యాహ్నం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ముంబయిలో మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని, ఆ సమయంలో గంటకు 40- 50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. భారత వాతావరణ శాఖ గోవాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో ఆదివారం వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ముందు జాగ్రత్త చర్యగా నదులు, జలపాతాల నుంచి దూరంగా ఉండాలని పేర్కొంది. గత 24 గంటల్లో గోవా తీరప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

### ఉత్తరాది రాష్ట్రాల అంచనా..

మే 24న ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, యూపీలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులుతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. జమ్ముకశ్మీర్, లద్ధాఖ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, రాజస్థాన్ లోని కొన్ని ప్రాంతాల్లో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే కొన్ని రోజుల్లో ఝూర?ండ్ అంతటా ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుందని తెలిపింది. మే 24-26 మధ్య బంగాల్, సిక్కిం, మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్ గఢ్, ఒడిశా, బిహార్ లో ఉరుములు, ఈదురుగాలులుతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం, ఆదివారం మధ్యప్రదేశ్, బిహార్ లో గంటకు 50-70 కి.మీ వేగంతో గాలులు వీస్తాయి. అండమాన్ నికోబార్ (మే 24-26), విదర్భ, ఛత్తీస్ గఢ్ (మే 24), బిహార్ (మే 25), ఒడిశా (మే 24, మే 27-29), బంగాల్, సిక్కిం (మే 28-29) లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## అందరికీ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు

# కల్పించడమే ప్రభుత్వం లక్ష్యం

మొదటి పేజి తరువాయి

వైరా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 ప్రైవేట్ కంపెనీల సహకారంతో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం చీకటిమయం అవుతుందని ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు.గడిచిన 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క విద్యుత్ ప్రాజెక్టు కూడా నిర్మించలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్,విండ్ పవర్, సోలార్ పవర్, పంపు స్టోరేజ్ పవర్,హైడల్ పవర్ ప్రాజెక్టులపై దృష్టి సారించామని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో హైడల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి అక్కడ ఉత్పత్తి చేసిన విద్యుత్తును మన రాష్ట్రానికి తెచ్చుకునేందుకు ఎంఓయూలు కుదుర్చుకున్నామని వివరించారు. అంతేకాకుండా రాజస్థాన్ రాష్ట్రంలోని ఎడారుల్లో సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని అన్నారు. విద్యుత్ విషయంలో అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని తెలంగాణ రాష్ట్రంలో సర్ ప్లస్ పవర్ ను అందిస్తున్నామని చెప్పారు. గడిచిన 10 ఏళ్లలో రాష్ట్రానికి ఏమీ చేయకుండా ప్రభుత్వ ఆదాయాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేశారని విమర్శించారు.ఫామ్ హౌస్ లో పడుకున్న నాయకులు ఈరోజు బయటకు వచ్చి ప్రజలకు అన్యాయం జరుగుతుందని ముసలి కన్నీరు కారుస్తున్నారని కేసీఆర్ ను పరోక్షంగా విమర్శించారు.బీఆర్ఎస్ నాయకులు ఆదాయాన్ని దోపిడీ చేస్తే న్యాయమా రాష్ట్ర సంపదను కాంగ్రెస్ ప్రజలకు పంచితే అన్యాయమా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతి రూపాయిని పోగేసి ప్రజలకు పంచుతామని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి నిరుద్యోగ యువకుడికి ఉద్యోగ అవకాశాలు స్వయంఉపాధి అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ జాబ్ మేళాలో వచ్చిన ప్రతి అవకాశాన్ని నిరుద్యోగులు అందిపుచ్చుకోవాలని సూచించారు. నేడు వచ్చిన చిన్న అవకాశం నుంచి ప్రతి మెట్టు ఎదిగి పెద్ద అవకాశాలకు మార్గం సుగుమం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులు ప్రతి అవకాశాన్ని బాధ్యతగా భావించి ముందుకు సాగాలన్నారు. ప్రతిరోజు, ప్రతి నిమిషం విలువైనదిగా నిరుద్యోగులు గుర్తించాలన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తితో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు.దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సుమారు 90 లక్షల కుటుంబాల పేదలకు సన్నబియ్యం ను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగం సాధించిన నిరుద్యోగులకు వైరా ఎమ్మెల్యే తో కలిసి భట్టి అపాయింట్మెంట్ లెటర్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, , సింగరేణి సిఎండి బలరాం నాయక్ , రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి ,నూతి సత్యనారాయణ, ఏదునూరి సీతారాములు , సూతకాని జైపాల్ , కట్ల రంగారావు, కట్ల సంతోష్, పమ్మి అశోక్, మల్లు రామకృష్ణ, మేడ ధర్మారావు , స్వర్ణ నరేందర్, వడ్డే నారాయణ, సూరంపల్లి రామారావు, కోసూరు శీను , దొబ్బల సౌజన్య , నంబూరి కనకదుర్గ,ధర్నా రాశేఖర్, కొప్పురావూరి శబరి నాథ్ , మండల నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు

# నీతి ఆయోగ్ సమావేశంలో ఆ విషయాన్ని నొక్కి చెప్పిన రేవంత్..

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో చేపట్టిన అనేకానేక కార్యక్రమాలను సమగ్రంగా వివరించి అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు ఆర్థిక చేయూతను అందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

చిన్న చిన్న అంశాలకు గిరిజనులను ఇబ్బంది పెట్టొద్దు.. ఫారెస్ట్ అధికారులకు మంత్రుల ఆదేశం

దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన ఆర్థిక, పాలనాపరమైన ప్రాధాన్యతలపై చర్చించడానికి ఈ వేదిక నుంచి మాట్లాడటం గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నానంటూ.. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ముందుగా పహల్గామ్ ఘటనను తీవ్రంగా ఖండించారు. “పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటనను తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో దేశ సాయుధ దళాలు చేపట్టిన ప్రతి చర్యకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం. దేశంలో శాంతి, ఐక్యతను కాపాడుకోవాలన్న సంకల్పానికి తెలంగాణ కట్టుబడి ఉంది. మన వీరుల ధైర్యానికి, త్యాగాలకు వందనాలు. 1971 లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో దేశానికి చిరస్మరణీయ విజయం అందించిన మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ నాయకత్వాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవడం సముచితం” అని అన్నారు. “దేశ స్వాతంత్ర్యం సాధించి వందేళ్లయ్యే 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థతో కూడిన వికసిత్ భారత్ లక్ష్యాలను నిర్దేశించుకోవడం స్ఫూర్తి దాయకం. ఆ లక్ష్యాలను చేరుకోగల సామర్థ్యం మనకుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రయాణంలో ముందువరుసలో నడవడానికి కీలక పాత్ర పోషించడానికి తెలంగాణ సిద్ధంగా ఉంది.

మాది ప్రజా ప్రభుత్వం.. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం : ఎంపీ

దేశం రాష్ట్రాల సమాఖ్య. అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సమగ్ర, స్థిరమైన అభివృద్ధితోనే వికసిత్ భారత్ సాకారమవుతుంది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి ముడిపడి ఉంటుంది. ఈ సమయంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు మద్దతుగా నిలవడంతో పాటు ఆయా రాష్ట్రాల సామర్థ్యాలను ఉపయోగించుకోవడం అత్యవసరం. అదే సమయంలో వెనుకబడిన రాష్ట్రాలకు అవసరమైన ప్రతి సహాయాన్ని కేంద్రం అందించాలి. రాష్ట్రాల మధ్య సమతుల్యత చాలా కీలకం. వికసిత్ భారత్‌కు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం తరఫున, ప్రజల తరఫున తెలంగాణ రైజింగ్ 2047 అనే నినాదంతో మా కార్యాచరణ పథకాన్ని సమర్పిస్తున్నాను. మా ఆకాంక్షలు, దృఢ సంకల్పానికి ఈ రోడ్ మ్యాప్ ప్రతిబింబిస్తుంది. మేం సంకల్పించిన సాహసోపేతమైన మార్పును సాధించాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం, భాగస్వామ్యం అత్యంత అవసరం. ఈ విషయంలో సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసి పని చేయాలని మేం ఆకాంక్షిస్తున్నాం. వన్ ట్రిలియన్ డాలర్ల సాధించే రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నాను. జాతీయ స్థాయి అంచనాల ప్రకారం ఈ లక్ష్యం 15 ఏళ్లలో సాధ్యమవుతుందని భావిస్తున్నాం. కానీ, ఈ ప్రయాణాన్ని వేగవంతం చేసి పదేళ్లలోపే లక్ష్యాన్ని సాధించాలన్న సంకల్పంతో తెలంగాణ ఉంది.

### ప్రతి జిల్లాకో ఫోరెన్సిక్ ల్యాబ్ : బండి సంజయ్

2047 నాటికి జాతీయ జీడీపీకి తెలంగాణ 8 శాతం, అంటే 2.4 ట్రిలియన్ల స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేసి తెలంగాణ జాతీయ లక్ష్యాలకు చోదకంగా నిలబడుతుంది. దేశంలో ఇప్పటికే పారిశ్రామిక, సాంకేతిక, పరిపాలనా సంస్కరణల్లో తెలంగాణ అగ్రగామిగా ఉండటం గర్వంగా ఉంది. ప్రస్తుతం దేశ జనాభాలో తెలంగాణ వాటా కేవలం 2.9 శాతంగా మాత్రమే ఉంది. ఆర్థిక సహకారం అందించడంలో తెలంగాణ వాటాను గణనీయంగా పెంచాలని కోరుకుంటున్నాం. భారత యూనియన్‌లో అత్యంత డైనమిక్, సంపన్న రాష్ట్రాల్లో ఒకటిగా ఎదగాలని మేం లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. స్థిరమైన, సమ్మిళితమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో పరస్పరం సహకరించుకోవాలి. దేశంలోని 6 మహా నగరాలైన ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్‌ల పట్టణ జీడీపీలో ప్రధాన వాటాను కలిగి ఉన్నాయి. ముంబయి, ఢిల్లీ లాంటి నగరాలతో పోల్చితే పరిమాణంలో చిన్నదైనప్పటికీ హైదరాబాద్ ఇప్పటికే %+ఙూ%లో సుమారు 2.5 శాతం సమకూర్చుతోంది. ఆర్థిక, ప్రతిభ, పెట్టుబడి, సాంకేతిక పురోగతి కేంద్రాలుగా ఉన్న ఈ మహా నగరాల పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడంలో గౌరవ ప్రధానమంత్రి, సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల నాయకత్వంలో జాతీయ స్థాయిలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

తిరుమలలో నమాజ్ చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయండి: ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్

ఈ టాస్క్‌ఫోర్స్ ఆయా నగరాల్లో ప్రత్యేక సమగ్ర పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాలకు పెట్టుబడులు, పాలన సంస్కరణలపై ప్రత్యేకమైన వ్యూహం ఉండాలి. జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఊపును తీసుకురావడంతో పాటు లక్షలాది ఉద్యోగాలను సృష్టించడంలో, ప్రపంచ పట్టణ ఆర్థిక వ్యవస్థలో భారతదేశ స్థానాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. తెలంగాణ రైజింగ్ 2047 లో మహిళా సాధికారత కీలకం. మహిళల సంఘాలకు పెట్టుబడులు సమకూర్చడం వలన వారి కుటుంబాలు, సంఘాలు, ఆర్థిక వ్యవస్థలో మంచి ఫలితాలు వస్తాయని తెలంగాణ ప్రభుత్వం దృఢంగా విశ్వసిస్తోంది. మహిళా స్వావలంబన, పెట్టుబడులు, చలనశీలత, ఆర్థికాభివృద్ధిని దన్నుగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ‘ఇందిరా మహిళా శక్తి మిషన్’ను ప్రారంభించింది. యువత సాధికారితపై రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం యువతను సమర్థమైన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే పౌరులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుని అందుకు అనుగుణంగా అనేక కార్యక్రమాలు చేపట్టింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, పోలీస్ పాఠశాల, ఏటీసీలు, పరిశ్రమలతో అనుసంధానమైన నైపుణ్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం ‘రాజీవ్ గాంధీ సివిల్ సర్వీసెస్ అభయహస్తం’ పథకాన్ని ప్రారంభించింది. ఎస్సీ ఉప వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు 2024, ఆగస్టు 1న చారిత్రాత్మక తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. సమగ్ర విశ్లేషణ అనంతరం కమిషన్ ఎస్సీల్లోని 59 కులాలను మూడు వర్గాలుగా విభజించాలని సిఫార్సు చేసింది. మారుతున్న కాలానుగుణంగా ఆర్థిక ప్రగతి పథం వైపు నడిపించడానికి తెలంగాణ పారిశ్రామిక రంగం పురోగతికి ప్రగతిశీల విధానాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు, కేంద్రీకృత నైపుణాభివృద్ధి వంటి అంశాలతో వ్యూహాత్మక పారిశ్రామికీకరణ ఎజెండాను తెలంగాణ అనుసరిస్తోంది. తెలంగాణ రాష్ట్రం తమదైన ఆర్థిక వ్యవస్థలతో పూర్తి పట్టణ (కోర్ అర్బన్)-పాక్షిక పట్టణ (సెమీ అర్బన్), గ్రామీణ ప్రాంతాలుగా విభజించి అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాం. హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీని లేదా భారత్ ఫ్యూచర్ సిటీని భారతదేశపు మొట్టమొదటి నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. భిన్న రంగాలు, స్థిరమైన పట్టణ-పారిశ్రామిక కేంద్రంగా 30 వేల ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ నగరం నిర్మితమవుతోంది. 15 లక్షల మందికి నివాసం, 7.5 లక్షల మందికి ఉపాధిని కల్పించేలా రూపొందుతోంది. .తెలంగాణ అభివృద్ధిని వేగవంతం చేయడమే కాకుండా జాతీయ ఆర్థిక, మౌలిక సదుపాయాల వృద్ధికి గణనీయంగా దోహదపడే ఈ ప్రాజెక్టులకు భారత ప్రభుత్వం నిర్మాణాత్మక మద్దతు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంది. దక్షిణ తెలంగాణలోని కరువు పీడిత మరియు ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు ఎస్. జైపాల్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జీవనాడి. ఈ పథకం 1,226 గ్రామాల తాగునీటి అవసరాలను, 12.36 లక్షల ఎకరాలకు సాగు నీటి వసతిని కల్పిస్తుంది. ఈ ఎత్తిపోతల పథకానికి అవసరమైన అనుమతులు ఇవ్వాలని, పథకానికి ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన కింద ఆర్థిక సహాయం అందించాలి. స్థిరమైన, సమ్మిళిత పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణ ఒక నమూనాగా అవతరించింది.

# కవిత చెప్పిన దెయ్యం ఆయనే..

సిస్టర్ స్ట్రోక్‌తో కేటీఆర్‌కు చిన్న మెదడు చితికిపోయిందంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో కమీషన్ తీసుకున్నప్పుడు లేని భయం.. కమిషన్ ముందుకు రావడానికి ఎందుకు అని ప్రశ్నించారు. గ్లోబెల్స్ ప్రచారంలో కేటీఆర్‌ను మించిన వారు లేరని, కేటీఆర్‌కు గ్లోబెల్ అవార్డు ఇవ్వాలని కామెంట్స్ చేశారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ నడుస్తోందని విమర్శించారు. కవిత అన్న దెయ్యం కేటీఆరే కావొచ్చు అంటూ అనుమానం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి కేటీఆర్‌కు లేదని తెలిపారు. కాళేశ్వరం కూలిపోయినప్పుడు అధికారంలో ఉంది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ ప్రశంసల కోసమే... ఈడీ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఈ కేసు బుక్ చేశారని తెలిపారు. యుద్ధంలో ట్రంప్ నీతిని మోదీ అమలు చేస్తున్నారని తెలిపారు. అబద్ధాన్ని నిజం చేయడం కోసం కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను కేటీఆర్ మర్చిపోయారన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిపై తప్పుడు విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. కేటీఆర్‌కు నీతి నిజాయితీ ఉంటే కాళేశ్వరం కూలేశ్వరం ఎలా అయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన పత్రికకు సహాయం చేస్తే తప్పా అని నిలదీశారు. గులాబీ కూలీల రూపంలో దోచుకున్న డబ్బు ఎక్కడిదో సమాధానం చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.

కేటీఆర్‌కు మతి భ్రమించింది: టీపీసీసీ చీఫ్

మరోవైపు కేటీఆర్‌కు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్‌కు అధికార దెయ్యం పట్టిందని.. కేసీఆర్‌కు పట్టిన దెయ్యం కేటీఆరే అని కవిత చెప్పకనే చెప్పారన్నారు. కవిత ఇచ్చిన ఝులక్‌తో కేటీఆర్‌కు మతి భ్రమిచిందంటూ వ్యాఖ్యలు చేశారు. కవిత లేఖతో మతిభ్రమించిన కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం స్కాంలో కేసీఆర్‌కు, హరీశ్‌రావుకు నోటీసులు అందడంతో షాక్ తిన్న కేటీఆర్ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. అవినీతిపై కేటీఆర్ మాట్లాడుతుంటే.. అధికార దెయ్యం పట్టిన కేటీఆర్ వేదాలు వల్లించినట్లు ఉందంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ మూడు ముక్కలాటలో ఓ ముక్క కవిత విడిపోవడం ఖాయమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసే ఉన్నట్లు బీఆర్ఎస్ నేతల మాటగా కవిత లేఖలో స్పష్టంగా చెప్పుకొచ్చారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కేసీఆర్‌పై బీజేపీ నేతలు పొగడ్తలు, సానుభూతి తెలుపుతున్నారని అన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ మైత్రికి ఇంతకంటే నిదర్శనం ఏం ఉంటుందన్నారు. పదేళ్ల పాలనలో కేటీఆర్ కుటుంబం చేసిన అవినీతి బయటపడకుండా ఉండేందుకు నరేంద్ర మోదీ, అమిత్ షా కాళ్లు పట్టుకుంది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. లిక్కర్ స్కాంలో కవితకు బెయిల్ కోసం బీజేపీ కాళ్లు పట్టుకుంది ఎవరో కేటీఆర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో కోమటి రెడ్డి ఒక సీనియర్ మంత్రి అని... కాంగ్రెస్‌లో ఇప్పుడు అంతా బాగుండడంతో తట్టుకోలేని కేటీఆర్ అనవసర విషయాలను ప్రస్తావిస్తున్నారన్నారు. నేషనల్ హెరాల్డ్ ఈడీ కేసు బీజేపీ కక్షపూరితంగా కాంగ్రెస్‌పై సృష్టించిన కేసని.. కాంగ్రెస్ సొంత పత్రికకు ఆ పార్టీ వారు నిధులు ఇవ్వడం అవినీతి ఎట్లా అవుతుందని ప్రశ్నించారు. అసలు కాళేశ్వరం, మేడిగడ్డ, విద్యుత్ ఒప్పందాలు, ఫార్ములా రేస్ ఇలా ఒకటేమిటి బీఆర్ఎస్ అవినీతి జాబితాకు అంతే ఉండదన్నారు. బీఆర్ఎస్ చేసిన కాంట్రాక్టులు, దందాలు మరిచి కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. ఒక వైపు కవిత, మరోవైపు కాళేశ్వరం కేసుతో ఉక్కిరిబిక్కిరవుతున్న కేటీఆర్ ఎటూ పాలుపోక


# సంపాదకీయం

## ఇప్పుడు అంబేడ్కర్ ఉంటే ఏం చేసేవారు

మావోయిస్టులది ప్రకటిత హింసామార్గం. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహాలూ లేవు. హింసామార్గాన్ని చేపట్టిన మావోయిస్టుల్ని హింసతోనే అంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది. కగార్, బ్లాక్ ఫారెస్ట్ తదితర ఆపరేషన్లు ఆ లక్ష్యంతోనే పనిచేస్తున్నాయి. ఈ విషయంలోనూ ఎవరికీ ఎలాంటి సందేహాలూ లేవు. అయితే, ప్రభుత్వం చేపట్టిన హింసామార్గం రాజ్యాంగ ఆదర్శాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందా? లేదా? అన్నది వర్తమాన ప్రజాస్వామికవాదుల్ని కుదిపేస్తున్న సందేహం. అంబుజ్‌మడ్‌లోని నారాయణ్‌పూర్ అడవుల్లో మే 21న సీపీఐ %-%మావోయిస్టు ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజును భద్రతాదళాలు హతమార్చాయి. ఆయనతో పాటు మరో పాతికమంది స్త్రీ%-%పురుష మావోయిస్టుల్నీ మట్టుబెట్టారు. ఈ సంఘటనపై ఎక్స్ వేదిక మీద స్పందించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, "నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో ఇది ఒక మైలురాయి విజయం" అన్నారు. హింసావాదుల్ని హింసతోనే అంతం చేయడం ధర్మబద్ధమే అని కొందరు అనవచ్చు. కేంద్ర హోం మంత్రి ప్రకటనలు కొందరికి సమంజసంగా అనిపించవచ్చు. మరికొందరికి గొప్ప ఉత్సాహాన్ని కూడ కలిగించవచ్చు. ఇంకొందరు ఉన్మాదంతో ఉగిపోనూవచ్చు. కమ్యూనిస్టుల్ని చీదరించుకునేవారో, విప్లవ వ్యతిరేకులో అలా అనుకుంటే అదో ఇది. కానీ, ప్రజలకూ ప్రభుత్వానికి మధ్య భారత రాజ్యాంగం అనే ఆధునిక పవిత్రగ్రంథం ఒకటుందని మరచిపోవడం ఆలోచనాపరులకు సమంజసం కాదు. రాజ్యాంగ ప్రకటిత ఆదర్శాలను మార్గదర్శకాలనూ ప్రభుత్వాలు సరిగ్గా పాటిస్తే తిరుగుబాట్లు తలెత్తాల్సిన అవసరమే ఉండదు. ప్రభుత్వాలు రాజ్యాంగ ఆదర్శాలను తుంగలో తొక్కినపుడే తిరుగుబాట్లు తలెత్తుతాయి. ఇది అందరికీ తెలిసిన సమాజ నియమం. జాతీయోద్యమ కాలంలోనే రాజకీయాల్లో రెండు స్రవంతులు ఏర్పడ్డాయి. మనం ఎంతగానో ఉద్వేగభరితంగా తలచుకునే భగత్‌సింగ్, అల్లూరి శ్రీరామరాజు, ఉద్ధామ్‌సింగ్ తదితరులది బాహాటంగా హింసామార్గం. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్‌లది అహింసామార్గం. వాళ్ళ మధ్య అభిప్రాయ బేధాలు, ఇతర వివాదాలు కూడ ఉండవచ్చుగాకబీ ఉన్నాయి కూడ. అయితే, అంతిమంగా వాళ్ళది అహింసామార్గం. చాలామంది వాళ్ల మధ్య ఘర్షణను మాత్రమే చూస్తుంటారు గానీ ఐక్యతను చూడరు. ఇదొక సెలెక్టివ్ విజన్. రాజ్యాంగ రచన సాగుతున్న కాలంలోనే పొరుగుదేశం చైనాలో రక్తపాత విప్లవం విజయవంతమై ఒక రకం సామ్యవాద సమాజం ఏర్పడింది. మనదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సాయుధపోరాట పంథాను కొనసాగిస్తున్నది. పైగా, అల్లూరి, భగత్‌సింగ్‌ల మీద ప్రజలకు ఆరాధనాభావం ఉంది. ఈ నేపథ్యంలో, ప్రభుత్వాల పనితీరుతో విసిగిపోయిన ప్రజలు సాయుధులై తిరగబడే ప్రమాదాన్ని నివారించాలనేది భారత రాజ్యాంగ రచనకు ప్రధాన లక్ష్యంగా మారింది. రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్ బిఆర్ అంబేడ్కర్ ఇదే విషయాన్ని ఇంకో పద్ధతిలో చెప్పాడు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత... ముందు రాజకీయరంగంలో సమానత్వాన్ని సాధిస్తుంది. ఆ తరువాత, భావి ప్రభుత్వాలు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లోనూ సమానత్వాన్ని సాధించడానికి ప్రత్యేకంగా ప్రయత్నించాలి అన్నాడు. పాలకులు అలా చేయకపోతే, వివిధ రంగాల్లో కొనసాగుతున్న అసమానత్వానికి బాధితులైనవారు తిరగబడి ఏకంగా 'ప్రజాస్వామ్య భవనాన్ని' పేల్చేస్తారు అని హెచ్చరించాడు. వివిధ రంగాల్లో కొనసాగుతున్న అసమానత్వాన్ని రూపుమాపని ప్రభుత్వాలను మనం ఏమీ అనం. వాళ్ళు అసమానత్వాన్ని పెంచిపోషిస్తున్నా అభ్యంతరం చెప్పం. అసమానత్వం మీద తిరగబడే ప్రజల్ని మాత్రం దోషులుగా, దారితప్పినవారిగా, హింసావాదులుగా, నైరాశ్యంలో కూరుకుపోయినవారిగా నిందార్థంలో చూస్తాం. మన ఆలోచనల్లో ఇదొక ద్వంద్వం. 19వ శతాబ్దం చివర్లో మద్రాసు%-%కలకత్తా ఈస్ట్ కోస్ట్ రైల్వే లైన్ నిర్మించడానికి, దారి కోసం బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆదివాసుల్ని అడవి నుంచి తరిమేసింది. రైలు పట్టాల కింద వేసే చెక్క స్లీపర్ల కోసం తూర్పు కనుమల్లోని అడవుల్ని విచక్షణా రహితంగా నరికి వేసింది. అడవిని కోల్పోయి, రోడ్డు నిర్మాణ కూలీలుగా మారిన ఆదివాసుల్ని అణా (6 నయాపైసలు), అర్ధణా (3 నయాపైసలు) వేతనం ఇవ్వడానికి కూడ వేధించింది. అణిచివేత ఈ స్థాయికి చేరుకోవడంతో అత్యంత సహజంగానే మన్యంలో తిరుగుబాటు తలెత్తింది. మన్యంకు వాయువ్య దిశలోనే బస్తర్ ఉంటుంది. అక్కడా అప్పట్లో మన్యం వంటి తిరుగుబాట్లు సాగాయి. అక్కడా అల్లూరి వంటి పోరాట వీరులు పుట్టుకొచ్చారు. అక్కడి ఆదివాసులు ఇప్పటికీ ఆ వీరుల్ని ఏడాదికి ఒకసారైనా తలుచుకుంటుంటారు. ఇప్పుడూ బస్తర్‌లో వందేళ్ల నాటి వేధింపులు సాగుతున్నాయి. ఆదివాసుల్ని అడవుల నుంచి తరిమేసి అటవీ సంపదనీ, ఖనిజ వనరుల్ని అస్మదీయ కార్పొరేట్లకు అప్పగించేందుకు ఒక మహాయజ్ఞం అక్కడ సాగుతోంది. ఆదివాసులకు అప్పుడూ, ఇప్పుడూ అణిచివేత స్వీయ అనుభవమే. తెల్లవాళ్ళ మీద తిరగబడడం న్యాయమేగానీ, నల్లవాళ్ల మీద తిరగబడడం అన్యాయం అని ఆదివాసులకు మన మైదానవాసులు హితవు చెపుతారా? అల్లూరిని చంపినపుడూ ఇంగ్లండులో సహితం మారుమోగేలా అదొక మైలురాయి విజయం అంటూ చాలా గట్టిగానే వికటాట్టహాసం చేశారు బ్రిటిష్ అధికారులు. భగత్‌సింగ్‌ను ఉరి వేసిన తరువాత 1931 ఏప్రిల్ 13 నాటి జనతా వార్తాపత్రికలో 'ముగ్గురు బాధితులు' శీర్షికతో అంబేడ్కర్ ఒక వ్యాసం రాశాడు. న్యాయదేవత మీద భక్తివిశ్వాసాలతో వాళ్ళే పని చేయలేదుబీ ఇంగ్లండ్‌లోని కన్జర్వేటివ్ పార్టీ పెద్దల్నీ, అక్కడి మూరు?లయిన జనాన్నీ సంతృప్తిపరచడానికి ఒక బలిదానాన్ని ఉరికంబం ఎక్కించారన్న వాస్తవం ఈ ప్రభుత్వానికే కాదుబీ మొత్తం ప్రపంచానికి కూడ స్పష్టంగా తెలుసు అంటూ తీవ్రంగా విమర్శించాడు.

# శ్వేతసౌధంలో మళ్లీ 'పంచాయితీ'


అతిథుల్ని పిలిచి బహిరంగంగా వాగ్యుద్ధానికి దిగటం ఏ రకంగా దౌత్యనీతి అవుతుందో, దాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎక్కడ నేర్చారో ఎవరికీ తెలియదు. కానీ ఆయన దాన్ని కొనసాగించదల్చుకున్నారని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంఫోసాతో వైట్‌హౌస్‌లో తాజాగా సాగిన జగడం నిరూపిస్తోంది. మొన్న ఫిబ్రవరిలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ట్రంప్ ఇదే మాదిరి తగువు పెట్టుకున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న దురాక్రమణ యుద్ధంలో తప్పంతా ఉక్రెయిన్‌దే అన్నట్టు తేల్చి, దాన్ని వెంటనే నిలిపేయాలని ఒత్తిడి తెచ్చారు. అడుగడుగునా అవమా నిస్తూ మాట్లాడారు. మళ్లీ మూణ్ణెల్లకు అదే వైట్‌హౌస్‌లో ట్రంప్ ఆ డ్రామాకే తెరతీశారు. నిజానికి ఇరు దేశాల అధినేతలు కలుసుకుని చర్చించినాక వారిద్దరూ కలిసి మాట్లాడే మీడియా సంయుక్త సమావేశం లాంఛనప్రాయమైనది. నాలుగు గోడలమధ్యా నిర్మొహమాటంగా మాట్లాడుకున్నా, వాదులాడుకున్నా... మీడియా సమావేశంలో పరస్పరం ప్రశంసించుకోవటాలు, రెండు దేశాల మధ్యా కుదిరిన ఒప్పందాల విశిష్టతను అతిగా చూపించుకోవటాలు జరిగిపోతాయి. ఇందువల్లరెండు దేశాల్లోనూ అధినేతలకు ప్రశంసలు దక్కుతాయి. కానీ ఇలాంటివి ట్రంప్‌కు పట్టవు. ప్రపంచానికి తాను మకుటంలేని మహారాజునని, ఎవరినైనా ఏమైనా అనగలనని అమెరికా శ్వేతజాతి ఓటరు మహాశయులకు ఆయన చెప్పదల్చుకున్నారు. అందుకే అతిథులుగా వచ్చిన అధినేతలను కెమెరాల ముందు ఇష్టానుసారం మాట్లాడటం అల వాటు చేసుకున్నారు. పోనీ ఆయన నిలదీస్తున్న అంశాలు గొప్పవేమీ కాదు. వాటిల్లో చాలామటుకు నకిలీవీ... నిరాధారమైనవీ. సామాజిక మాధ్యమాల్లో ఎవరెవరో పెట్టే తప్పుడు పోస్టింగులే వాటికి ఆధారం. ఉక్రెయిన్‌లో దేశాధినేతను మార్చి, ఆయన ద్వారా రష్యాను చీకాకుపెట్టి చివరకు అది రెచ్చిపోయి దాడిచేసే స్థితి కల్పించింది అమెరికాయే. అటు తర్వాత రష్యాను ప్రపంచంలో ఏకాకిని చేయటానికి ప్రయత్నించి, ఉక్రెయిన్‌కు పెద్దయెత్తున ఆయుధాలు అమ్ముకున్నది అమెరికాయే. నాటో దేశాలను సైతం ఈ రొంపిలోకి దించింది కూడా ఆ దేశమే. జో బైడెన్ హయాంలో ఇవన్నీ జరిగినట్టు తెలిసినా, ట్రంప్ ఏమీ తెలియనట్టు నటించారు. ఉక్రెయిన్‌నే వేలెత్తి చూపారు. ఇప్పుడు రాంఫోసాతో సైతం అదే తరహాలో వ్యవహారం నడిపారు. దక్షిణాఫ్రికాలో శ్వేతజాతీయుల ఊచకోత సాగుతున్నదనీ, వాటిల్లో చాలాభాగం బయటకు రావటం లేదనీ ట్రంప్ వాదించారు. ఒకప్పటి శ్వేతజాతి పాలనలో నల్లజాతీయులపై అఘాయి త్యాలు జరిగాయని ఒప్పుకుంటూనే ఇప్పుడు నల్లజాతి పాలనలో శ్వేతజాతీయుల్ని ఆ మాదిరేహింసిస్తున్నారని చెప్పుకొచ్చారు. మీ వద్ద ఆధారాలున్నాయా అని రాంఫోసా అడిగితే, లేవని అంగీ కరిస్తూనే ట్రంప్ ఒక వీడియో ప్రదర్శించారు. అందులో నల్లజాతి వామపక్ష నాయకుడు జూలియస్ మలేమా 'శ్వేతజాతి ఆఫ్రికన్లను హతమార్చండ'ంటూ నినాదాలిస్తున్న దృశ్యాలు కనబడ్డాయి. మొత్తం గంటసేపు జరిగిన ఈ మీడియా సమావేశంలో రాంఫోసా ఎక్కడా ఆవేశానికి పోకుండాఎంతో



సంయమనంతో ట్రంప్‌కు జవాబిచ్చే ప్రయత్నం చేశారు. నిజానికి దక్షిణాఫ్రికాలో ఇప్పటికీ నాలుగింట మూడొంతుల వ్యవసాయ భూములు 8 శాతంకన్నా తక్కువ జనాభాగల శ్వేతజాతీయుల చేతుల్లో వున్నాయి. జనాభాలో 80 శాతంగా వున్న నల్లజాతీయులకు వ్యవసాయ భూముల్లో వాటా కేవలం 4 శాతం మాత్రమే. కానీ ట్రంప్ మాత్రం దక్షిణాఫ్రికా ప్రభుత్వం శ్వేతజాతీయుల భూముల్ని గుంజుకుని వాటిని నల్లజాతీయులకు పంచు తున్నదని ఆరోపించారు. శ్వేతజాతి దురహంకార పాలనలో నల్లజాతీయుల నుంచి అక్రమంగా చేజిక్కించుకున్న భూములు వెనక్కిప్పించాలని స్థానికులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నా అక్కడి ప్రభుత్వం అంగీకరించటం లేదు. దానికి బదులు స్వచ్ఛందంగా అమ్మటానికి సిద్ధపడే శ్వేత జాతీయులకు పలు రాయితీలిస్తున్నది. శ్వేతజాతి రైతుల ఊచకోత సాగుతున్నదన్న ట్రంప్ వాదన కూడా పూర్తి అబద్ధం. నేరాల రేటు చూస్తే ప్రపంచంలోనే దక్షిణాఫ్రికా ముందుంది. అక్కడ సగటున రోజుకు 72 హత్యలు జరుగుతాయి. ఆరుకోట్ల జనాభాగల ఆ దేశంలో హతుల్లో అత్యధికులు నల్లజాతీయులు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం నిరుడు 26,232 మంది హత్యకు గురైతే అందులో కేవలం 8 మంది మాత్రమే శ్వేతజాతి రైతులు. వాస్తవాలు ఇవికాగా ట్రంప్ వైట్‌హౌస్ వేదికగా ఒక దేశాధినేతపై ప్రపంచమంతా చూస్తుండగా దబాయించటం ఎంత దారుణం! నిజానికి రెండు దేశాలూ చర్చించి పరిష్కరించుకోవాల్సినవి చాలావున్నాయి. శ్వేతజాతి రైతుల ఊచకోత ప్రచారాన్ని నమ్మటంతో బైడెన్ హయాంలోనే నిధులు ఆపేశారు. ట్రంప్ వచ్చాక 25 శాతం సుంకాల విధింపును ప్రకటించారు. ఆ దేశంలోని సహజ వనరులపై ట్రంప్ కన్నుపడింది. వీటిపై అర్థవంతమైన చర్చలు జరగకుండానే తప్పుడు ప్రచారంపై వాదులాట సాగింది. గాజాలో ఇజ్రాయెల్ సాగిస్తున్న ఊచ కోతపై ధైర్యంగా అంతర్జాతీయ న్యాయస్థానం తలుపుతట్టింది దక్షిణాఫ్రికాయే. రాంఫోసా అదృష్టం బాగుండి ట్రంప్‌కు ఆ సంగతి గుర్తురాలేదు. లేకుంటే మరింతగా విరుచుకుపడేవారు. వర్తమాన ప్రపంచంలో పలు దేశాధినేతలు తప్పుడు సమాచారాన్నీ, వదంతుల్నీ ప్రచారంలో పెట్టి అధికారంలోకొచ్చినవారే. ఈ ఎత్తుగడలే మరోసారి అందలం ఎక్కిస్తాయని... రాజ్యాంగాన్ని సవరించి మూడోసారి అధ్యక్షుడు కావాలని కలగంటున్న ట్రంప్ విశ్వసిస్తున్నారు. ఇలాంటపుడు అమెరికాలో అడుగుపెట్టడానికీ, ట్రంప్‌తో చీవాట్లు తినటానికీ ఏ దేశాధినేతయినా ధైర్యం చేయగలరా?

# విదేశాంగ విధానం ధ్వంసం!

భారత విదేశాంగ విధానంపై కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ పూర్వ నేత యశ్వంత్ సిన్హా విమర్శలు గుప్పించారు. విదేశాంగ విధానాన్ని ప్రధాని మోదీ పూర్తిగా తన నియంత్రణలో ఉంచుకోవడం, విదేశాంగ విధానం మొత్తం తన చుట్టూ తిరిగేలా (పర్సనలైజ్) చేయడం వల్ల దేశానికి హాని జరుగుతున్నదని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ మాజీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్‌తో జరిగిన ఓ ఇంటర్వ్యూలో యశ్వంత్ సిన్హా ఈ విధంగా స్పందించారు. ఆ ఇంటర్వ్యూలో సిన్హా తన మనసులోని పలు భావాలను పంచుకున్నారు. 1971లో బంగ్లా విముక్తి పోరు, 1984లో ఇందిరాగాంధీ హత్య, తదనంతరం రాజీవ్‌గాంధీ భారీ విజయం సాధించడం.. ఆ తర్వాత నవీన భారత్ రూపొందడానికి దోహదం చేసిన రాజకీయ, ఆర్థిక విధానాలపై వారు చర్చించారు. మోదీ హయాంలో భారత విదేశాంగ విధానాన్ని సిన్హా విమర్శించారు. 'విదేశాంగ విధానాన్ని మోదీ పూర్తిగా పర్సనలైజ్ చేసేశారు. విదేశాంగ మంత్రి జైశంకర్‌కు ఆ స్థాయి లేదు. మాలి రాజధాని టింబక్టూకి తప్ప, మోదీ అన్ని ప్రాంతాలను సందర్శించారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉంటాడు. మరి ఫలితం ఏది? పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణం ఇచ్చినప్పుడు ఏ దేశం కూడా భారత్‌కు మద్దతు ఇవ్వలేదు' అని సిన్హా తెలపడం గమనార్హం. అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వంలో సిన్హా విదేశాంగ శాఖ మంత్రిగా పనిచేశారు. 'దక్షిణాసియాలోని మన పొరుగు దేశాల్లో ఏ ఒక్కరితోనూ మనకు సత్సంబంధాలు లేవు. ఇజ్రాయెల్, తైవాన్, తాలిబన్లతో మాత్రమే మనకు మంచి సంబంధాలు ఉన్నాయి' అని సిన్హా ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ పహల్గాం ఘటన జరగడం, ఆ తర్వాత వెంటనే ఆపరేషన్ సిందూర్ చేపట్టడంపై సిన్హా విస్మయం వ్యక్తం చేశారు. ఇదంతా ఎన్నికల జిమ్మిక్కేనని అభిప్రాయపడ్డారు. దేశ భద్రత అంశాన్ని ఎన్నికల్లో లబ్ధి కోసం మోదీ సర్కారు వాడుకుంటున్నదని విమర్శించారు. పుల్వామా, యురి పేరు చెప్పుకొని మోదీ ఓట్లు అడిగారని తీవ్రంగా స్పందించారు. 'పహల్గాం ఉగ్రదాడి తర్వాత సమాధానాలు లేని అనేక ప్రశ్నలు మిగిలిపోయాయి. పుల్వామా, యురిలో ఏం జరిగిందో మనకు ఇప్పటికీ స్పష్టత లేదు. పహల్గాం విషయంలోనూ ఇదే జరుగుతుంది. ఉగ్రదాడి చేసిందెవరు? వారు ఏమయ్యారు?' అని సిన్హా ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మీడియా సమావేశాన్ని నిర్వహించకపోవడాన్ని సిన్హా ప్రస్తావించారు. 'మీడియాను మోదీ ఎదుర్కొలేరు. టెలిప్రాంప్టర్ లేకపోతే ఆయన మాట్లాడలేరు' అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గురించి పదేపదే చెప్పడాన్ని సిన్హాతోపాటు కపిల్ సిబల్ ఎద్దేవా చేశారు. ప్రజలకు కనీసం ట్రిలియన్ అనే పదానికి అర్థం కూడా తెలియదని, తలసరి ఆదాయం పెంచకుండా ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గురించి మాట్లాడటంలో అర్థం లేదని వారు విమర్శించారు. 1971లో బంగ్లా విముక్తి పోరాటం సమయంలో భారత దృక్పథాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసేందుకు తన రాజకీయ ప్రత్యర్థి అయిన జయప్రకాశ్ నారాయణ్‌ను భారత దౌత్య ప్రతినిధిగా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ పంపించిన ఘటనను సిన్హా గుర్తుచేసుకున్నారు. 1971 వేసవి కాలంలో ఆరు వారాల



వ్యవధిలో మాస్కో, లండన్, హెల్సింకి, వాషింగ్టన్ సహా 16 దేశాల రాజధానులను జయప్రకాశ్ సందర్శించారు. బంగ్లా ఏర్పాటు పట్ల భారత విధానాన్ని ఆయా దేశాలకు వివరించారు. 'జయప్రకాశ్ నారాయణ్‌ను ఇందిరాగాంధీజీ సంప్రదించడం, ఆయన అందుకు అంగీకరించడాన్ని ఎవరైనా ఊహించగలరా? ఆ రోజులే వేరు' అని సిన్హా అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత విదేశాల్లో భారత వాణిని వినిపించేందుకు నరేంద్రమోదీ సర్కారు ప్రతిపక్ష పార్టీలను సంప్రదించకుండానే పలువురు విపక్ష నేతల పేర్లను దౌత్య ప్రతినిధుల జాబితాలో చేర్చింది. ఈ చర్యపై విమర్శలు వచ్చాక ప్రతిపక్ష పార్టీలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సంప్రదించారు. భారత్–పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తీరుపై కూడా సిన్హా సందేహాలు వ్యక్తం చేశారు. పీవోకే, పాక్‌లో ఉగ్రవాద శిబిరాలను నాశనం చేయడమే భారత్ ఉద్దేశమైతే, అది నెరవేరినప్పుడు వెంటనే ప్రధాని మోదీ ఏకపక్షంగా కాల్పుల విరమణను ఎందుకు ప్రకటించలేదు? ఇదేమైనా 100 మీటర్ల రేసా.. ట్రంప్ వెంటనే ప్రకటించడానికి? అమెరికా పరిపాలనా విభాగం, ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ శాఖ మంత్రి రూబియో మొదటినుంచి ఒకే మాట మీద ఉన్నారు. మోదీ మాత్రం ఈ విషయమై పూర్తిగా నిశ్శబ్దంగా ఉన్నారు' అని సిన్హా విమర్శించారు. పాత, కొత్త బీజేపీలను సిన్హా పోల్చారు. పాత బీజేపీ మతోన్మాద పార్టీ కాదని, కొత్త బీజేపీ ప్రజలను విడగొట్టి పాలిస్తున్నదని ఆరోపించారు. పార్లమెంట్‌లో తాను గడిపిన రోజులను గుర్తుచేసుకున్న సిన్హా.. ఇప్పటి భారత్ కంటే అప్పటి భారత్‌నే తాను ఇష్టపడతానని చెప్పారు. 'వాజపేయి, చంద్రశేఖర్, పీవీ మంచి మిత్రులు. వారు పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు సభలో వాడీవేడీ చర్చ జరిగేది. అది అక్కడితోనే ముగిసేది. ఒక్కసారి సభ బయటికి వస్తే, సెంట్రల్ హాల్‌లో వారు నవ్వుతూ మాట్లాడుకునేవారు. సభ వాతావరణం ఎప్పుడూ విషపూరితం కాలేదు. సభ చర్చలో ఎన్నడూ వ్యక్తిగత విమర్శలు, దాడులు జరిగేవి కావు' అని సిన్హా నాటి రోజులను నెమరువేసుకున్నారు. 'యూపీఏ హయాంలో ఒకనాడు తీవ్ర చర్చ జరిగి సభ వాయిదా పడింది. ఆ తర్వాత ప్రతిపక్ష సభ్యుల వద్దకు వచ్చి తాను మరీ ఎక్కువ కఠినంగా మాట్లాడానా? అని ప్రణబ్ ముఖర్జీ అడిగారు. అప్పుడు సాధారణం కంటే ఎక్కువ కోపంగా మాట్లాడావని, సభ మొదలయ్యాక క్షమాపణలు కోరితే అంతా సర్దుకుంటుందని నేను చెప్పాను. ఆయన అలాగే చేశారు. అలాంటి సభా వాతావరణం ఇప్పుడు లేనే లేదు' అని సిన్హా ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎన్నాళ్లీ కమిషన్ల కహానీ

కాళేశ్వరం ప్రాజెక్టుపై తమ ఎదుట విచారణకు హాజరు కావాలని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఇది ఊహించిన పరిణామమే. కేసీఆర్‌నే లక్ష్యంగా చేసుకొని రాజకీయ కక్షసాధింపులో భాగంగా ఈ కమిషన్ ఏర్పాటైనట్టు ముందే దేశమంతటికీ అర్థమైంది. 2024 మార్చిలో ప్రారంభమైన విచారణ లో చివరికి 14 నెలల తర్వాత లక్ష్యం మేరకు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. దేశంలో కమిషన్ల కథలు అందరికీ తెలిసినవే. అదే కోవలోనే ఈ కమిషన్ విచారణ సాగింది. ఇప్పటివరకు అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, ప్రాజెక్టుతో సంబంధం లేనివారిని పిలిపించారు. ప్రభుత్వం ఆశించిన విధంగానే చాలామంది సమాచారం ఇచ్చినట్టు తెలుస్తున్నది. వాటితోనే విచారణ ముగుస్తున్నదని భావిస్తున్న తరుణంలో కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలకు పిలుపు అందింది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసిపట్టి తెలంగాణ భూములను పారించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టు ఇది. అంతా శుభారంభమే అయినా.. ఆ తర్వాత మేడిగడ్డ వద్ద బ్యారేజీ కుంగడం, ఆ తర్వాత ప్రభుత్వం మారిపోవడం, కమిషన్ ఏర్పాటు వంటి పరిణామాలు జరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టును నిరర్థకంగా మార్చే ప్రయత్నం జరిగింది తప్ప మేడిగడ్డ బ్యారేజీని బాగుచేయించి దాన్ని కొనసాగించాలనే ప్రయత్నం చేయలేదు. ఆ ఉద్దేశం ప్రభుత్వంలో ఏ కోశానా లేదు. ఎల్ అండ్ టీ ముందుకు వచ్చి ఉచితంగా మరమ్మతులు చేస్తామన్నా అనుమతులు ఇవ్వలేదు. ఒక్క పిల్లర్ కుంగిపోతేనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ప్రాజెక్టు మొత్తం కూలిందనే వాదన చేస్తూ దాన్నే కొనసాగిస్తున్నారు. మిగిలిన రిజర్వాయర్లనూ వినియోగించడం లేదు. సాగు నీటి కొరత వల్ల లక్ష ఎకరాలకు పైగా పంటలు ఎండిపోయినా వారిలో చలనం రాకపోవడం శోచనీయం. తెలంగాణకు గోదావరి జలాలు ప్రాణప్రదమైనవి. వాటిని అన్నివిధాలా వినియోగించుకోవాలి. కాళేశ్వరం ఆనవాళ్లు లేకుండా చేయాలనే తపన తప్ప, కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయించి రైతులను బాగుపరిచే ప్రత్యామ్నాయాలేవీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు. ఇదెంత విషాదం? తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తామని చెప్పినా దానిపై అడుగు



ముందుకేయలేదు. రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్‌ను వాడుకుంటున్నదనే విషయం అంతిమంగా అర్థమవుతున్నది. కేంద్ర ప్రభుత్వం సైతం ఈ ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని గుర్తించి దాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు సలహా సూచనలు ఇవ్వకపోగా చోద్యం చూస్తున్నది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఈ విషయాన్ని బహిర్గతం చేసింది. ఏతావాతా తెలంగాణకు తీవ్ర నష్టం చేయడమే ఈ రెండు పార్టీల ఉద్దేశంగా కనిపిస్తున్నది. ఇప్పటికే పోలవరం ద్వారా గోదావరి జలాలను, బనకచర్ల ద్వారా కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం తరలించుకొని వెళ్లే సన్నాహాల్లో ఉన్నది. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నివిధాలా సహకరిస్తున్నాయి. కాళేశ్వరం విచారణ పేరిట తతంగం నడిపించి, ఏదో చేద్దామన్న యావ కాంగ్రెస్ ప్రభుత్వంలో కనిపిస్తున్నది. కానీ, అది సాధ్యమయ్యే పనికాదు. న్యాయవ్యవస్థ రాజకీయాలకు అతీతమైంది. విద్యుత్తు కమిషన్ వ్యవహారంలో ప్రభుత్వానికి ఇప్పటికే చేదనుభవం ఎదురైన విషయాన్ని మర్చిపోరాదు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మేడిగడ్డ వద్ద బ్యారేజీ కాదు. ఎన్నో రిజర్వాయర్లు, సొరంగాలు, వందల కిలోమీటర్ల కాలువలు. ప్రభుత్వం ఇకనైనా కమిషన్ల కథలు మాని, పాలనపై దృష్టిసారించాలి. రాష్ట్రానికి ప్రయోజనకరమైన పనులు చేయాలి. ఎన్నికల హామీ లో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు ఇంకా నెరవేరలేదు. తద్వారా ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. మొత్తంగా రాష్ట్రంలో అభివృద్ధి స్తంభించిపోయింది. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని ముఖ్యమంత్రి ప్రతీ సభలో చెప్తుండటం విడ్డూరం. ఇలాంటి పరిస్థితి నుంచి ఎలా గట్టెక్కాలి? రాష్ట్ర ప్రజలకు ఏ విధంగా మేలు చేయాలని ఆలోచించాలి తప్ప, కమిషన్‌లు, విచారణల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజ లే చరమగీతం పాడుతారు. ఆరు గ్యారంటీల ను పక్కనపెడదామనుకునే ఆలోచనతోనే కాం గ్రెస్ ప్రభుత్వం ప్రజలకు కథలు చెప్తున్నది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రాజెక్టుకు కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి ఆ నీటిని పారించాలి. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలి. వర్షాభావ ప్రాంతాల్లో కొత్త ప్రాజెక్టులు చేపట్టి కార్యదక్షతను నిరూపించుకోవాలి.

## మునగ సాగును మరింత ప్రోత్సహించాలి

విస్తృతంగా అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, ఎ : మునగ సాగును మరింత ప్రోత్సహించాలని, పంట సాగుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులు, డిఆర్డిఏ, వెలుగు సిబ్బందితో మునగ సాగుపై కన్వర్జెన్స్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అద్భుతమైన పోషక విలువలు కలిగిన, లాభదాయకమైన, ఆర్థికమైన అంశంగా మునగను పరిగణించవచ్చని, జిల్లాలో మునగ సాగును ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో బ్రహ్మసముద్రం, రాయదుర్గం మండలాల్లో మునగ పంట సాగు ఒక్కో మండలంలో 100 ఎకరాల చొప్పున చేపట్టేందుకు లక్ష్యం నిర్ణయించగా, ఆయా మండలాల్లో 100 ఎకరాలు ఉంటే ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేయవచ్చని, అందుకు అనుగుణంగా మునగ సాగును చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒక ఎకరాకు 6 నుంచి 8 వేల చెట్లతో పంట పండించవచ్చని, ప్రణాళిక ప్రకారం క్షేత్రస్థాయిలో పంట సాగును అమలు చేయాలన్నారు. పంటగానే కాకుండా మునగ ఔషధ తయారీలో, పౌడర్ గా, నూనెగా తయారు చేసి ఉపయోగించవచ్చని, రైతులు పెద్దఎత్తిన మునగ సాగుకు ముందుకు వచ్చేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పంట సాగు అనంతరం మార్కెటింగ్ కోసం ముందుగానే ప్రణాళిక రూపొందించాలన్నారు. ఉపాధి హామీ కింద ఏడాదికి 200 ఎకరాలు మునగ సాగుకు లక్ష్యం కేటాయించడం జరగగా, దానిని చేరుకోవాలన్నారు. ఎఫ్.పి.ఓలను గుర్తించి షేడ్ నెట్స్, కలెక్షన్ సెంటర్స్ ఇవ్వాలన్నారు. మునగ సాగుపై క్షేత్రస్థాయిలో ప్రతి బుధవారం మండల అధికారులతో సమావేశం పెట్టుకొని మునగ సాగును ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ పిడి శైలజ, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏడి ఫిరోజ్ ఖాన్, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, డిపిఎం గంగాధర్, ఏపిడిలు, ఎఫ్.పి.ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..



అనంతపురం,: ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాక్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డిఓ, కేశవ నాయుడు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, తహసీల్దార్ హరికుమార్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కట్టె కాలే వరకు పచ్చ కండువా మెడలోనే ఉంటుంది

ఆ రోజు పరిటాల రవీంద్రకు ఎన్టీఆర్ ఆ కండువా వేశారు

నాకు నందమూరి బాలక్రిష్ణ.. పచ్చ కండువా వేశారు

జిల్లా మినీ మహానాడులో పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు





పుట్టపర్తి : కట్టె కాలే వరకు పచ్చ కండువా నా మెడలోనే ఉంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. పుట్టపర్తిలో జరిగిన శ్రీసత్యసాయి జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో సహచర టీడీపీ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీ పార్థసారథితో కలసి పాల్గొన్నారు. ధర్మవరం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణకు పద్మభూషన్ అవార్డు వచ్చిన నేపథ్యంలో అభినందనలు తెలుపుతూ పెట్టిన తీర్మాణం బలపరిచే అవకాశం కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. నందమూరి కుటుంబానికి మన జిల్లాకు విడదీయరాని బంధం ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్నో ప్రాంతాలు ఉన్నప్పటికీ ఆరోజు ఎన్టీఆర్ హిందూపురం నియోజకవర్గాన్నే ఎంచుకున్నారన్నారు. వెనుకబడిన ఈ ప్రాంతాన్ని ముందుకు నడిపించేందుకు ఆయన చూపిన చొరవ మరువలేనిదన్నారు. అదే విధంగా రాజకీయంగా ఇక్కడున్న ఇబ్బందుల్ని తొలగించి.. ప్రజలకు సమస్యల్ని దూరం చేశారన్నారు. అదే విధంగా నందమూరి బాలక్రిష్ణ కూడా హిందూపురం నియోజకవర్గాన్నే ఎంచుకుని వరుసగా మూడు సార్లు విజయం సాధించారన్నారు. ఆయనకు ఇప్పుడు అవార్డు, రివార్డులు రాగానే పొంగిపోలేదని.. మనం చూపించే ప్రేమాభిమానాలే ఆయనకు గొప్పగా ఉంటాయన్నారు. పరిటాల రవికి ఆ రోజు ఎన్టీఆర్ ఏ విధంగా పచ్చ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారో.. అలాగే నాకు కూడా బాలక్రిష్ణ మొట్టమొదటి సారి కండువా వేశారన్నారు. పరిటాల రవి బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడిన ఆశయాలు నాకు ఏవిధంగా వారసత్వంగా వచ్చాయో.. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు నందమూరి కుటుంబం నుంచి అదే వారసత్వంగా వచ్చాయన్నారు. చివరి వరకు ఈ కండువా నా మెడలోనే ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు....

## కడపలో జరిగే మహానాడు పై మంత్రులు సమీక్ష..

రికార్డు స్థాయిలో అభిమానులు తరలి వస్తారని వెల్లడి



నెల్లూరు : కడపలో ఈనెల 27 నుంచి జరిగే మహానాడుకు జిల్లా నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు వస్తున్నారని.. అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పక్కాగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ వెల్లడించారు. మంత్రి నారాయణ నివాసంలో ఆనం రామనారాయణ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను వారిద్దరు చర్చించుకున్నారు. రాష్ట్ర మహానాడుకు జిల్లా నుంచి 50 వేల మంది తరలి వస్తారని అంచనా వేశారు. అందుకు సంబంధించిన రవాణా సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.. అవసరమైన మేరకు ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలను సైతం అద్దెకు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. మహానాడుకు వచ్చే నేతలు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు నిర్వహిస్తున్నారని.. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి, టిడిపి నేత బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంకా కొందరు పోలీసులు వైసీపీ ముసుగు వేసుకుని పని చేస్తున్నారు

నేటికీ టీడీపీ కార్యకర్తలపై కేసులు నమోదవుతున్నాయి

కార్యకర్తలకు అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

జిల్లా మహానాడులో ఎమ్మెల్యే పరిటాల సునీత

పార్టీ ఆదేశాలతో శ్రీరామ్ ధర్మవరం టికెట్ వదలుకున్నారన్న సునీత





అనంతపురం : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా.. ఇంకా కొంత మంది పోలీసులు వైసీపీ ముసుగు వేసుకుని పని చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పుట్టపర్తిలో జరిగిన శ్రీసత్యసాయి జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యేలు, ఎంపీ పార్థసారథి, జిల్లా టీడీపీ నాయకులతో కలసి పాల్గొన్నారు. రాప్తాడు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పరిటాల సునీత మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ టీడీపీ అని.. ఎంతో మందికి రాజకీయ భిక్ష పెట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. ఆ రోజు పరిటాల రవీంద్రకు కూడా రాజకీయంగా అవకాశం కల్పించింది ఎన్టీఅర్ అన్నారు. ఒకప్పుడు జిల్లాలో టీడీపీ జెండా పట్టుకోవాలంటే భయపడే రోజుల్లో పరిటాల రవి ముందు నిలబడ్డారన్నారు. ధర్మవరంలో బాంబుల సంస్కృతి ఉన్న సమయంలో కూడా పరిటాల రవి ఎదురొడ్డి నిలిచారన్నారు. ఐదేళ్ల పాటు ధర్మవరంలో పార్టీ కోసం పరిటాల శ్రీరామ్ ఎంతో కష్టపడి పని చేశారని.. కానీ అధిష్టానం సూచన మేరకు సీటు కూడా వదులుకున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చిన్న మాట చెప్పగానే శ్రీరామ్ ఏమాత్రం ఆలోచించకుండా సీటు వదులుకున్నారన్నారు. పార్టీ కోసం మా కుటుంబం ఎంత కట్టుబడి ఉందో ఇది ?ఒక ఉదాహరణ అన్నారు. గత ఐదేళ్లలో నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ రోజు మేము ఇక్కడ కూర్చున్నామంటే కార్యకర్తల వలనేనన్నారు. ఆ రోజు వైసీపీ నాయకులు చెప్పినట్టుగా టీడీపీ కార్యకర్తలను పోలీసులు ఇష్టానుసారంగా వేధించారన్నారు. ఒక్కొక్కరిపై 20 నుంచి 30 కేసులు పెట్టారన్నారు. అయితే ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఇంకా టీడీపీ కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొందరు పోలీసులు ఇంకా వైసీపీ ముసుగు వేసుకుని కార్యకర్తలపై కేసులు పెడుతున్నారన్నారు. అందుకే ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దృష్టి తీసుకెళ్దామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా చాలమందికి ఎలాంటి పనులు జరగడం లేదని.. రెవెన్యూ విషయాల్లో న్యాయం చేయలేదన్నారు. దీనిపై కూడా సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్లు ఇలా అన్నీ కార్యకర్తలకు అందాల్సిన అవసరం ఉందని.. వారికి ఇవి అందించాల్సిన బాధ్యత మనపై ఉందని సునీత అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. మరోవైపు జిల్లా మహానాడులో రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పేరూరు ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం, చెన్నేకొత్తపల్లిలో హార్టీ కల్చర్ హబ్ ఏర్పాటు, జాకీ పరిశ్రమ స్థానంలో మరో గార్మెంట్ పరిశ్రమ, మరువవంకలకు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం, ఆత్మకూరు, అనంతపురం రూరల్ తహసీల్దార్ కార్యాలయాలు, ఈ ఏడాది రైతులకు సబ్సిడీపై 5వేరుసెనగ బస్తాలు ఇవ్వడం వంటివి జిల్లా నుంచి తీర్మాణాలు చేయాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపణలు చేస్తున్నవారి చెంప పగిలేలా వచ్చే నెల నుంచి అన్నదాత సుఖీ భవ, అమ్మకు వందనం

## అనంత ప్రభుత్వాసుపత్రిలో విశ్రాంతి ధామమ్ కి భూమి పూజ

కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా..

ప్రభుత్వాసుపత్రుల్ని మారుస్తున్నాం

విశ్రాంతి ధామమ్ భూమి పూజ

కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

త్వరలో 1200పడకల ఆసుపత్రికి

మారుస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ముంబై తరహాలో డార్మెట్రీ కూడా

నిర్మిస్తామన్న ఎమ్మెల్యే



అనంతపురం అర్బన్వ్ : ప్రభుత్వాసుపత్రిలో రోగుల అటెండర్ల సౌకర్యం కోసం రాష్ట్రంలో మూడవ విశ్రాంతి ధామమ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అనంతపురం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఈ విశ్రాంతి ధామమ్ నిర్మాణానికి ఇవాళ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అహుడా చైర్మన్ టీసీ వరుణ్, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, మాజీ ఎంపీ సైపుల్లా, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ తో పాటు ప్రభుత్వాసుపత్రి వైద్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. 75 లక్షల రూపాయలతో విశ్రాంతి ధామమ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండర్లు పడుతున్న ఇబ్బందులు చూసి ఇలాంటి విశ్రాంతి ధామమ్ నిర్మించాలని ఎంపీని కోరగా.. ఆయన తన ఫండ్స్ నుంచి నిధులు ఇచ్చారన్నారు. ప్రస్తుతం 560 పడకల ఆసుపత్రిగా ఉన్నప్పటికీ 1200 మంది చికిత్సలు అందుతున్నాయన్నారు. 2500 మంది అవుట్ పేషెంట్లు వస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి 1200 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరినట్టు చెప్పారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రులు మారుస్తున్నామన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న విశ్రాంతి ధామమ్ ఫస్ట్ ఫ్లోర్ లో ముంబై తరహాలో డార్మెట్రి కూడా నిర్మిస్తామన్నారు. నామ మాత్రపు ఛార్జీలతో అటెండర్లు ఉండేలా చూస్తామన్నారు. ఇంకా మిగిలిన ఆసుపత్రిలో కూడా ఇలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఇలాంటి విశ్రాంతి ధామమ్ మూడవదిగా చెప్పారు. రోగులు అటెండర్లు ఆసుపత్రి ప్రాంగణంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని... అందుకే దీనిని తీసుకొచ్చామన్నారు. మిగిలిన ఆసుపత్రిలో కూడా ఇలాంటివి నిర్మించే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. విశాఖ, తిరుపతి తర్వాత అనంతపురంలో ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే సెంట్రల్ ల్యాబ్ కూడా నిధులు కేటాయించినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ

## కడపలో జరిగే మహానాడుకు తరలి రండి

కార్యకర్తలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు

మహానాడుకి జన సమీకరణపై టీడీపీ కార్యాలయంలో సమావేశం

జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎంపీ అంబికా, పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణతో కలసి చర్చలు



అనంతపురం అర్బన్ :ఈనెల 27 నుంచి కడపలో జరగనున్న రాష్ట్ర స్థాయి తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో మహానాడుకు తరలి వెళ్లేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణ జిల్లా టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు మహానాడు జరగనున్న నేపథ్యంలో ఏ రోజు అక్కడికి వెళ్లాలి కార్యకర్తలు వచ్చేందుకు వాహనాలు, భోజన సౌకర్యం వంటి వాటి గురించి చర్చించారు. అనంతపురం నియోజకవర్గం నుంచి ఎంత మంది వస్తారన్న దానిపై వివరాలు సేకరించారు. తొలి రోజు పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి, రెండో రోజు కూటమి ఏడాది విజయాలపై చర్చ, మూడో రోజు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని నాయకులన్నారు. అందుకే చివరి రోజు బహిరంగసభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి మహానాడు కావడంతో పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్టు తెలిపారు. మహానాడుకు వచ్చే కార్యకర్తలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా అన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, టిడిపి సీనియర్ నాయకుడు తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, జిల్లా తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, మాజీ జడ్పీ ఛైర్మన్ చమన్ సాబ్ తనయుడు, టిడిపి నాయకుడు

## విద్యార్థుల భవిష్యత్తుకు మీరే స్ఫూర్తిదాయకం కావాలి!

-ఎన్డీఏ కార్యాలయంలో ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలతో సమావేశం.

-మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు ప్రైవేట్ యాజమాన్యంతో సమావేశం.

-విద్య విషయంలో మంత్రికి మంచి పేరు తేవాలి!

-పేద విద్యార్థులపై కాసింత ఫీజుల వెసులుబాటు కల్పించాలి.

-స్కూళ్లలో విద్యార్థులకు అధునాతన సౌకర్యాలు కల్పించాలన్నదే మంత్రి ఆశయం.

-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.



ధర్మవరం :ధర్మవరం పట్టణం యందు శనివారం ఎన్డీఏ కార్యాలయంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంతో మంత్రి ఆదేశాల మేరకు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యాజమాన్యం, స్కూల్ హెడ్మాస్టర్ల తో పలు ప్రత్యేక విషయాలు చర్చించడం జరిగింది. గత ప్రభుత్వంలో స్కూల స్థితిగతులను, కష్టాలను స్కూల్ యాజమాన్యం హరీష్ బాబుకి విన్నవించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ....... విద్యార్థుల చదువు వారి భవిష్యత్తుకు దారి. విద్య వారి జీవితానికి స్ఫూర్తి దాయకం కావాలి. వారు స్కూళ్లను, మిమ్మలను నమ్మి సుదూర ప్రాంతాల నుండి వస్తుంటారు. తల్లిదండ్రులు నమ్మకంతో మీ స్కూళ్లకు చేర్పించి ఉంటారు. కనుక ఆ విద్యార్థులను మన బిడ్డలుగా భావించి, మంచి స్ఫూర్తితో వారికి విద్యాబుద్ధులు నేర్పించాలని, ఫీజుల విషయంలో నియంత్రణను పాటించాలని, ఫీజుల పట్టికను స్కూలు బయట వేయాలని, పేద విద్యార్థులకు అందుబాటులో ఫీజులు కల్పించాలని, ఫీజులంటూ... విద్యార్థులను వారి తల్లిదండ్రులను పీడించకూడదు. విద్యార్థుల జీవితాలను కాపాడాల్సింది మీ బాధ్యతే అని మీరు గుర్తు పెట్టుకోవాలని, విద్యార్థులకు ఆట స్థలంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నదే మంత్రి సిద్ధాంతమని.... ఆశయమని, స్కూళ్లలో ఏ కష్టం వచ్చినా మంత్రి కార్యాలయం ను సంప్రదించాలని ఎవరికి లంచాలు గాని, డబ్బులు గానీ ఇవ్వకూడదని, అలా ఎవరైనా మిమ్మల్ని డిమాండ్ చేస్తే అలాంటి వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని, మంత్రి సహాయ సహకారాలు ఎల్లవేళలా మీ పట్ల ఉంటాయని తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు బస్సులో వస్తుంటారు, ఆ బస్సులు కండిషన్లో ఉండాలి! ఏవైనా ప్రమాదాలు జరిగితే వాటికి మీరే బాధ్యత వహించాలి. కనుక బస్సుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, విద్యార్థులకు సౌకర్యవంతమైన బస్సు ఫీజులను కల్పించాలని, మంత్రి తరఫున హరీష్ బాబు వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కార్యాలయ సిబ్బంది, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం మరియు హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

## ప్రతిరోజు ఇంటింటికి చెత్త సేకరణ ఖచ్చితంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, :జిల్లాలో ప్రతిచోటా రోజు ఇంటింటికి చెత్త సేకరణ ఖచ్చితంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఇంటింటికి చెత్త సేకరణపై వెనుకబడిన పంచాయతీ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి హ్యాబిటేషన్లలోనూ ఇంటింటికి చెత్త సేకరణ 100 శాతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నుంచి ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ఇంటింటికి చెత్త సేకరణపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరగగా, అందులో కందుకూరులో ఇంటింటికి చెత్త సేకరణ ఎందుకు జరగడం లేదని, ప్రతి చోట చెత్త సేకరణ పూర్తిగా చేయాలని, అందుకు అవసరమైన క్లాప్ మిత్రలను నియమించుకోవాలన్నారు. వారానికి రెండుసార్లు చెత్త సేకరణ చేస్తున్నారా అంటే విడపనకల్లు మండలం గడేకల్లు చేయడం లేదన్నారు. తప్పనిసరిగా చెత్త సేకరణ ప్రతిరోజు చేయాలని, ఇందుకు సంబంధించి 15వ ఫైనాన్స్ నుంచి డబ్బు వస్తోందని, ఖర్చు పెట్టాలన్నారు. వచ్చేనెల ప్రభుత్వం నుంచి మళ్లీ సర్వే చేయడం జరుగుతుందని, సర్వేలో వెనుకబడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిఎల్పిఓ విజయ్ కుమార్, డిపిఆర్సి అధికారి మాధవి, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రపై 100 శాతం దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురర్, :యోగాంధ్రపై 100 శాతం దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో యోగాంధ్ర క్యాంపైన్ పై అధికారులు, ఆయాసంస్థల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపైన్ పై రోజువారీగా షెడ్యూల్ ని సమీక్ష చేస్తామని, యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ చేపట్టాలని, మాస్టర్ ట్రైనర్లకు, ట్రైనర్స్ కు శిక్షణ ఇవ్వడం ముఖ్యమైనదన్నారు. మండల స్థాయిలో 27, 28, 29, 30, 31న ట్రైనింగ్ నిర్వహించాలని, గ్రామస్థాయిలో కూడా ట్రైనింగ్ నిర్వహించాలన్నారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ ఇప్పటివరకు 5,834 జరిగాయని, మండల వారీగా, అర్బన్ ప్రాంతాలలో మరిన్ని రిజిస్ట్రేషన్ పెంచాలన్నారు. జిల్లాస్థాయిలో మాస్టర్ ట్రైనర్లు 100 మందితో రిజిస్టర్ చేయించాలని, మండలానికి 200 మంది ట్రైనర్స్ ని రిజిస్టర్ చేయించాలన్నారు. జిల్లాలో ఒక బృందంగా ఏర్పాటై కార్యక్రమాలు చేపట్టాలన్నారు. షెడ్యూల్ ప్రకారం ఎప్పటికప్పుడు కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించి వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, జిల్లా షెడ్యూల్ అందులో షేర్ చేయాలన్నారు. యోగేంద్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆయుర్వేదిక్ డాక్టర్ భాస్కర్, ఆయుష్ డాక్టర్ రామకుమార్, హోమియో డాక్టర్ లాల్యానాయక్ పురుష యోగా ఇన్స్ట్రక్టర్ గురురాజ్, ఫిమేల్ యోగా ఇన్స్ట్రక్టర్ కృష్ణవేణి, ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు


## ముప్పు మనిషితోనా?.. ఏఐతోనా?

ఇప్పుడు ఎక్కడ చూసినా కృత్రిమ మేధ (ఏఐ) గురించే చర్చలు సాగుతున్నాయి. ఏఐతో ఎన్నో ప్రయోజనాలుంటాయని చాలామంది చెబుతుంటే, దానివల్ల మానవాళే ప్రమాదంలో పడుతుందనే వాదనా బలంగానే వినిపిస్తోంది. అయితే, ఏఐ కంటే కూడా మనం ఆందోళన చెందాల్సింది, జాగ్రత్తపడాల్సింది మరొకటుంది. ఇప్పుడు ఎక్కడ చూసినా కృత్రిమ మేధ (ఏఐ) గురించే చర్చలు సాగుతున్నాయి. ఏఐతో ఎన్నో ప్రయోజనాలుంటాయని చాలామంది చెబుతుంటే, దానివల్ల మానవాళే ప్రమాదంలో పడుతుందనే వాదనా బలంగానే వినిపిస్తోంది. అయితే, ఏఐ కంటే కూడా మనం ఆందోళన చెందాల్సింది, జాగ్రత్తపడాల్సింది మరొకటుంది. అదే.. మానవ సహజ మూర?త్వం (నాచురల్ స్టుపిడిటీ)! ఆధునికత, సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ మనిషిలో మూర?త్వమూ పెరుగుతుండటం ఆందోళన చెందాల్సిన పరిణామం! విజ్ఞానం పెంచుకుంటున్న కొద్దీ మానవాళి వివేకాన్ని కోల్పోతోంది. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాలో వచ్చేవాటిని క్రాస్‌చెక్ చేసుకోకుండా నమ్మేసి వెంటనే ఇతరులకు ఫార్వర్డ్ చేయడం, వాటిపై అర్థంపర్థంలేని ఆవేశాన్ని వెళ్లగక్కడం లాంటివన్నీ మన సహజ మూర?త్వానికి నిలువుటద్దాలే! హింస, ఘర్షణలతో లాభం కంటే నష్టమే ఎక్కువని అనుభవమైనా పంథా మారకపోవడం మూర?త్వం కాక మరేంటి? చరిత్రలోకి తొంగిచూస్తే మనిషి బలహీనతలు, నియంత్రణలేని భావోద్వేగాలు, అహంకారం, ద్వేషాలే వినాశకర విద్వేషాలకు యుద్ధాలకు కారణమని అర్థమవుతుంది. మొదటిసారి చేస్తే పొరపాటు! రెండోసారి, మూడోసారీ అదే చేస్తే! చేసిన తప్పు నుంచి నేర్చుకోకుండా, తప్పని తెలిసినా పదేపదే చేయడం, ఒప్పని తెలిసినా చేయకపోవడం.. ఇదేగదా మహాభారతంలో దుర్యోధనుడు ప్రదర్శించిన సహజ మూర?త్వం!

### జాగ్రత్త పడాల్సింది మనమే

భావోద్వేగాలకు బానిసలుగా మారి, ముందస్తు అభిప్రాయాల ప్రభావంతో నిర్ణయాలు తీసుకోవడం పెద్ద అవలక్షణం! నచ్చిన నాయకులు చేస్తున్నది, చెబుతున్నది తప్పయినా, నమ్మిన సిద్ధాంతం ఆచరణలో సత్ఫలితాలు ఇవ్వకపోయినా సమర్థించడం, గుడ్డిగా అనుసరించడం సబబేనా? ఊరంతా అనుకుంటున్నారని నమ్మేయడం, నిజానిజాలు తెలుసుకోకుండా మూకధోరణికి లొంగిపోవడం మనిషిలోని సహజ మూర?త్వానికి నిలువెత్తు నిదర్శనాలు! ఈ ప్రపంచంలో ఉన్నదంతా వైవిధ్యమేనని గుర్తించలేక ఒక మతంకంటే మరో మతం, ఒక జాతికంటే మరో జాతి, ఒక భాషకంటే మరో భాష గొప్పదని అనుకుంటూ రోజురోజుకూ వెనక్కి వెళ్లడం విచారకరం. వ్యాపార ప్రచార మాయలో పడి ముఖం తెల్లగా మారేందుకు, అలా కనిపించేందుకు ఏంటేంటో పూసుకుంటున్నాం! నలుపంటే ఎందుకంత నామోషీ? తన ప్రతిభతో ప్రపంచాన్ని మైమరపించే స్థాయికి ఎదిగిన మైకెల్ జాక్సన్ కూడా ఈ మాయలో పడిపోయాడంటే ఏమనుకోవాలి? పొద్దున్నే లేచి నడవడం ఆరోగ్యానికి మంచిదని తెలుసు. కానీ చేయం! ఏదిపడితే అది తినడం మంచిది కాదని తెలుసు. అయినా వదలం! సెల్‌ఫోన్‌కు బానిస కాకూడదని తెలుసు. చూడకుండా ఉండలేం. ఇవన్నీ సహజ మూర?త్వ ప్రతీకలే! ఏఐ ఆధారిత డ్రైవర్ రహిత కారులో లోపం ఉంటే సాఫ్ట్‌వేర్ సరిచేస్తే సర్దుకుంటుంది. కానీ, ఓ చేతిలో సెల్‌ఫోన్ చూస్తూ మరోచేత్తో డ్రైవింగ్ చేసే మనుషులను ఎలా మార్చగలం? తెలిసీ తప్పులు చేయడం, పక్షపాతం ప్రదర్శించడం మనిషికే చెల్లు! ఏఐ అలా చేయదు. ఏఐ అనేది పూర్తిగా డాటా, ట్రైనింగ్‌పై ఆధారపడింది. ఆ రెండింటినీ మనిషే ఇస్తాడు. మనిషి ఇచ్చే డాటా పక్షపాతంతో నిండినదైనా, అసంపూర్ణమైనా, తప్పు అయినా.. ఏఐ నిర్ణయాలూ తదనుగుణంగానే ఉంటాయి! ఉదాహరణకు.. ఓ మతం గురించో, ఓ ప్రాంతం గురించో తప్పుడు డాటా, తప్పుడు ట్రైనింగ్ ఇస్తే ఏఐ నిర్ణయాలు తప్పుగానే ఉంటాయి. మనిషి మూర?త్వమే ఏఐ మూర?త్వాన్నీ పెంచుతుంది. అందుకే ఏఐ నిర్ణయాలను నమ్మడంలో కూడా మనిషి జాగ్రత్త పడాల్సిందే. చాట్ జీపీటీ, గ్రోక్, డీప్‌సీక్ చెప్పినంత మాత్రాన అంతా సత్యమనుకోవడం మూర?త్వమే. స్వయంగా క్రాస్‌చెక్ చేసుకోకుండా ఏఐ రోగ నిర్ధారణను నమ్మి ఒక డాక్టర్ గుడ్డిగా చికిత్స మొదలు పెడితే ఎలా ఉంటుందో ఊహించుకోండి! ఏఐ అయినా, మరే సాంకేతికత అయినా మానవాళికి విపత్తుగా తయారవుతుందంటే, దానికి కారణం మనిషే! మన ఆలోచనలే! మనిషి బాధ్యత మరిచి దురుద్దేశంతో వ్యవహరిస్తేనే ఏఐ కూడా మూర?ంగా మారుతుంది! కాబట్టి ఏఐ ప్రమాదకరంగా మారడమా, మారకపోవడమా అనేది మనిషి ఆలోచనలపైనే ఆధారపడి ఉంది. మనిషి విలువలకు తిలోదకాలిస్తే, ఏఐ కూడా విలువల్లేకుండా ఉంటుంది. మరి విలువలతో కూడిన ఎథికల్ ఏఐని తయారు చేయాల్సిన బాధ్యత మనిషిపైనే ఉంది. ఏఐ డెవలపర్లు, కంపెనీలు, వినియోగదారులు, ప్రభుత్వాలు సమష్టిగా బాధ్యత తీసుకుంటేనే ఏఐ ప్రమాదకారి కాకుండా ప్రయోజనకారి అవుతుంది! ఏఐకి ఫీడ్ అయ్యే డాటా అంతా మనిషి జీవితమే! ఏఐని ఎంత బాగా వాడుకుంటామనే దానిపైనే మానవాళి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. మన మూర?త్వాన్ని ఏఐకి కూడా ఆపాదిస్తే, అది వెనక్కి తీసుకోలేనంత వినాశకరంగా మారుతుంది. కాబట్టి మనిషి తన తెలివిని నిరూపించుకోవడం కోసం కాకుండా విశ్వం మేలు కోరడమే ఏఐ పరిశోధనల పరమార్థం కావాలి.

### అదీ అసలైన వివేకం



ఆధునిక సాంకేతికతను రూపొందించడానికి మనిషి తరతరాలుగా నిరంతరం తపిస్తూనే ఉన్నాడు. తన తెలివికి పదను పెడుతూనే ఉన్నాడు. కానీ, మానవాళికి నిజంగా మేలు జరగాలంటే.. గతంలో చేసిన తప్పులను అర్థం చేసుకుని, జీవజాలం మేలు కోరడమే అసలైన తెలివి అని మనిషి గుర్తించాలి. తన అధికారం, ఆధిపత్యం లాంటి భౌతిక భావనల నుంచి బయటికొచ్చి, శాంతియుత సమాజం కోసం ఆలోచించడమే నిజమైన జ్ఞానం అని అవగతం చేసుకోవాలి. ఈ భూమ్మీద ఆధిపత్యం తన హక్కు అని భావించకుండా, తానూ అందరిలో ఒకడినని అర్థం చేసుకోవడం అసలైన వివేకమని గుర్తెరగాలి. మనుషులుగా ఎంత ఆధునికంగా, సాంకేతికంగా బలోపేతం అవుతాం అనేకంటే కూడా సాటి మనుషులు, జీవజాలంతో ఎంత సామరస్యంగా సహజీవనం చేస్తామనే దానిపైనే మానవాళి మనుగడ ఆధారపడి ఉంటుంది. దాన్నుంచి దూరమైతే మానవతకే అర్థం లేదు.

# ఘనంగా సత్యసాయి టీడీపీ మహానాడు

**పసుపుమయంగా మారిన జిల్లా టీడీపీ మహానాడు**

**కార్యకర్తల సంక్షేమానికే టీడీపీ పెద్దపీట**

**టిడిపి కార్యకర్తలకు వెన్నంటి ఉండి కాపాడుకుంటాం**

**వైసిపి పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి**

**తెలుగు తమ్ముళ్లకు ఘనమైన పండుగా ఈ మహానాడు**

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



శ్రీ సత్యసాయి జిల్లా : సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని కప్పల బండ వద్ద ఏర్పాటు చేసిన హిందూపురం పార్లమెంట్ స్థాయి జిల్లా టీడీపీ మహానాడు అత్యంత ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తిలో నిర్వహించిన హిందూపురం పార్లమెంట్ స్థాయి టీడీపీ మహానాడు పసుపు మయంగా మారింది. ముందుగా టీడీపీ నాయకులు టీడీపీ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రం కప్పలబండ వద్ద నిర్వహించిన హిందూపురం పార్లమెంట్ స్థాయి జిల్లా టీడీపీ మహానాడు కు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంజినప్ప అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ, చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితా, ఎంపీ పార్థసారథి, పుట్టపర్తి



,రాప్తాడు , మడక శిర,కదిరి నియోజవర్గ ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకట ప్రసాద్ ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప,ధర్మవరం నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్, డిసిఎంఎస్ చైర్మన్ వెంకటేష్ ,టీడీపీ ప్రజా ప్రతినిధులు,నాయకులు హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని భావించి పేదల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.కార్యకర్తలకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చిన గొప్ప వేదిక మహానాడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే మరో వైపు అభివృద్ధి లో ఇతర రాష్ట్రాలకు దీటుగా ఎపిని ముందుకు పోతున్న సిఎం చంద్రబాబుకి, కార్యకర్తల సంక్షేమం కనీసం అహర్నిశలు కృషి చేస్తున్నా మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 2024 ఎన్నికల్లో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ,పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చిన్నవయస్సులోనే నాపై ఎంతో బరువు బాధ్యతలు కలిగిన పుట్టపర్తి ఎమ్మెల్యే పదవిని అప్పగించి ఇంతమంది టీడీపీ కార్యకర్తల కుటుంబాన్ని ఇచ్చిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ముందుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి శిరస్సు వంచి వందనాలు తెలుపుకుంటున్నాను. ఆయన మంచి తనం తో 30 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవను గుర్తించి పుట్టపర్తి ఎమ్మెల్యే గా తనను గెలిపించారని అందుకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే ప్రజావేదికను కలచివేసిన తరవాత అక్కడి నుంచి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను జగన్ ప్రభుత్వం కుప్ప కూల్చిందని పేర్కొన్నారు. చివరకు అమరావతి రాజధాని మూడుముక్కలు చేశారని గుర్తు చేశారు. దాంతో మొన్న ఎన్నికల్లో వైసీపీ 11 సీట్లకు పరిమితమైందని తెలిపారు. టిడిపి 163 సీట్లతో అధికారంలోకి రావడం 12500 కోట్లతో పోలవరం నిర్మాణం 15000 కోట్లతో అమరావతి రాజధాని నిర్మాణ ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఏపీని బంగారు రాష్ట్రంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి చేస్తున్నాడని కొనియాడారు. భవిష్యత్తులో యువనేత నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతితోపాటు తెలుగుదేశం పార్టీ మరింత అభివృద్ధి చెందిన అవకాశం ఉందన్నారు. అయితే గత వైసిపి పాలనలో అక్రమ కేసులు ఎదుర్కొన్న కార్యకర్తలకు అండగా నిలుస్తామని ఆ కేసులన్నీ ప్రభుత్వం ద్వారా ఎత్తేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ , యోగలం పాదయాత్రతో యువకుల్లో ఆత్మస్థైర్యం నింపి వైసిపి గుండెల్లో భయం పుట్టించిన ఏకైక నాయకుడు నారా లోకేష్ అని పేర్కొన్నారు. కోటి మందికిపైగా సభ్యత్వం కలిగిన ఏకైక ప్రాంతీయపార్టీ దేశంలో ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీని పేర్కొన్నారు. టిడిపి కార్యకర్తకు రూ.100 సభ్యత్వం తో రూ . 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఘనత దేశ చరిత్రలో తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చింది అన్న నందమూరి తారకరామారావు అయితే ప్రజాపాలనలో దశా దిశ కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. అభివృద్ధి అంటే టిడిపి , టిడిపి అంటే అభివృద్ధి అని నిరూపించి పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనే దేశానికి నిదర్శనమని అన్నారు. అప్పటి వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబుపై కక్ష్య సాదింపుల చర్య తో అక్రమ కేసుల్లో ఇరికించి 53 రోజులపాటు జైల్లో పెట్టిన పాపానికి నేడు వైసిపి పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందని అన్నారు. కార్యకర్తల త్యాగ ఫలితమే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు కృషి చేస్తున్నారని ఆయన స్ఫూర్తితో పుట్టపర్తి నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తల కోసం అన్ని విధాలుగా అండగా ఉంటావని హామీ ఇచ్చారు. ఆ చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. పుట్టపర్తి సత్య సాయిబాబా 100వ జయంతిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగ గుర్తించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ,కూటమి ప్రభుత్వానికి ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరో 32



తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలని ముఖ్యమంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనించాలని మహానాడు వేదిక ద్వారా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు.అదేవిధంగా జిల్లా మహానాడులో తీర్మానం చేసిన పుట్టపర్తి నియోజకవర్గ సమస్యలను ఆమోదించారు.193 చెరువులను రెండు రిజర్వాలను నింపాలని వాటి భూ సేకరణ కోసం రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు.పుట్టపర్తి కొత్తచెరువు బుక్కపట్నం మూడు మండలాలను కలిపి మార్చాలని కోరారు.బుక్క పట్నం చెరువు కింద రైతులకు ప్రభుత్వం ద్వారా పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.హంద్రీనీవా కాలువ 9వ ప్యాకేజీ కింద నష్టపోయిన రైతులకు పరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వానికి తీర్మానం చేశారు.వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆరు మండలం నుంచి కన్వీనర్లు టీడీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మహానాడు ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు అక్కడికి విచ్చేసిన టిడిపి నాయకులకు కార్యకర్తలకు పెద్ద ఎత్తున బోజన సదుపాయాన్ని ,త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు.

# త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీ

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు**

**త్వరలో అక్రమ కేసుల మాఫీనా నిర్ణయం**

**రాయలసీమ అభివృద్ధే సీఎం చంద్రబాబు ధ్యేయం**

**కడప మహానాడు విజయంతం చేద్దాం : మంత్రి సవిత**

పుట్టపర్తి : టీడీపీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఇస్తామని, త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల మాఫీపైనా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. పుట్టపర్తిలో శనివారం నిర్వహించిన జిల్లా మహానాడు సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. పేదలకు, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో టీడీపీ మరింత బలోపేతమైందన్నారు. దేశంలో ఏ పార్టీకీ లేని కార్యకర్తల బలం టీడీపీకి మాత్రమే సొంతమన్నారు. కన్నబిడ్డల మాదిరిగా కార్యకర్తలను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కాపాడుకుంటున్నారన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నామన్నారు. పేద కార్యకర్తల పిల్లల చదువులకు పార్టీ అధిష్టానం అండగా నిలుస్తోందన్నారు.



### రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తాం...

సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ జోరుగా సాగుతోందని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే అమరావతి, పోలవరం ప్రాజెక్టు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మరో కొద్ది నెలల్లో పోలవరం ప్రాజెక్టు పూర్తి కానుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే, రాయలసీమలో ప్రాజెక్టులన్నీ నీటితో నింపుకోవొచ్చునన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు కూడా పూర్తయితే రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తామన్నారు. గత ప్రభుత్వ అసమర్థత కారణంగా రాయలసీమ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. సీఎం చంద్రబాబు రాకతో, రాయలసీమలో పలు పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయన్నారు. రాయలసీమను పారిశ్రామిక హబ్ గా, హార్టీకల్చర్ హబ్ గా అభివృద్ధి చేయానికి సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

### త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీ

గడిచిన ఎన్నికల్లో కూటమి విజయంలో కార్యకర్తల కృషి మరువలేనిదని మంత్రి సవిత కొనియాడారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఇస్తామన్నారు. త్వరలోనే నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని, ఇప్పటికే ఈ దిశగా మంత్రి నారా లోకేశ్ చర్యలు ప్రారంభించారని వెల్లడించారు. గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులపైనా బనాయించిన అక్రమ కేసుల మాఫీపైనా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యకర్తల పార్టీ టీడీపీ అని అన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించి మహానాడు విజయవంతానికి జిల్లా టీడీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారధి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, మాజీ మంత్రలు ఎన్. కృష్ణప్ప, పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప, నాయకులు పరిటాల శ్రీరామ్, జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంతకుముందు మినీ మహానాడు ప్రారంభం సందర్భంగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సవిత సహా ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. టీడీపీ జెండాను మంత్రి సవిత ఆవిష్కరించారు.

# రేషన్ సరుకుల నాణ్యత బాగుండాలి

**క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలి**

**కార్డుదారులు, వినియోగదారులతో ప్రవర్తన బాగుండాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**



అనంతపురం, :రేషన్ సరుకుల నాణ్యత బాగుండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్బ్యాక్ పై ఎఫ్పి షాప్ డీలర్లు, గ్యాస్ ఏజెన్సీలు, ఎండియు ఆపరేటర్లతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ పంపిణీ ప్రభుత్వ ప్రాధాన్యత పథకమని, ఇది క్షేత్రస్థాయిలో బాగా అమలు అవ్వాలని, దీనిని అందరూ అర్థం చేసుకుని చక్కగా పనిచేయాలన్నారు. ఈ విషయమై ఎప్పటికప్పుడు జెసి, డిఎస్ఓ, అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. మీరు తీసుకున్న రేషన్ సరుకులు నాణ్యత బాగుందా అని ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా కార్డుదారులకు ఫోన్ వెళ్లడం జరిగిందని, అందులో 50 శాతం కన్నా నాణ్యత తక్కువగా ఉన్న వారిని పిలిపించడం జరిగిందని, మళ్లీ ఇదే సమావేశం నెల రోజుల తర్వాత ఉంటుందని, అప్పుడు మిమ్మల్ని పిలుస్తామని, వచ్చే నెల కూడా నాణ్యత బాగాలేదని తెలిస్తే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల మీరు రేషన్ సరుకులు తీసుకున్నారా అంటే అనంతపురం అర్బన్ లో ఎక్కువగా తీసుకోలేదని వచ్చిందని, మీ కార్డుదారులతో ప్రవర్తన బాగుండాలని, బాగా మాట్లాడాలని, వారిని గౌరవిస్తూ మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. ఎండియు ఆపరేటర్లు డబ్బులు తీసుకున్నారా అంటే గుంతకల్లు, అనంతపురం అర్బన్ లలో నెగటివ్ ఫీడ్బ్యాక్ వచ్చిందని, గుంతకల్లులో 11 దుకాణాల పరిధిలో ఎక్కువ ధరలు తీసుకున్నారని వచ్చిందని, సిఎస్డిటిలు మీ పరిధిలోని ఎఫ్పి షాపుల పట్ల ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్ ఉన్న ధర కన్నా ఎక్కువ డిమాండ్ చేస్తున్నారా అంటే అమిత్ గ్యాస్ ఏజెన్సీ కింద అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్ ప్రవర్తన బాగుందా అంటే లక్ష్మీ ఎంటర్ప్రైజెస్, కార్తికేయ ఇండేన్, సాయి ప్రేమ్ ఇండేన్ ఏజెన్సీలలో 100 శాతం బాలేదని ఫీడ్బ్యాక్ వచ్చిందని, ప్రవర్తన మార్చుకోవాలన్నారు. ఒక నెల తర్వాత మళ్లీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అప్పటిలోగా పరిస్థితిలో మార్పు రావాలన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి అధికారులు, ఎఫ్పి షాప్ డీలర్లు మంచిగా పని చేయాలని, చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. బియ్యం బ్లాక్ మార్కెట్లలో అమ్ముతున్నారని, అలా జరగకుండా చూసుకోవాలన్నారు. ఒకటో తేదీ నుంచి ఎఫ్పి షాప్ ల నుంచి రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందులో ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు.ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సీఎస్డిటిలు, ఎఫ్పి షాప్ డీలర్లు, గ్యాస్ ఏజెన్సీలు, ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చేసినట్లైనా

# స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు.

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.జీవన రాణి



విజయనగరం, : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.జీవన రాణి వారి అధ్యక్షతన గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ చట్టం 1994 అమలుపై నియమించిన జిల్లా స్థాయి మరియు ఉప జిల్లా స్థాయి అడ్వజరి కమిటీ సమావేశము నిర్వహించారు. గర్భస్థ పిండ పరిస్థితి, వ్యాధుల గుర్తింపు తదితర పరీక్షలకు వినియోగించవలసిన యంత్రాలను లింగ నిర్ధారణకు ఉపయోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ప్రభుత్వం నిర్దేశించిన చట్టాన్ని తప్పక అమలు చేస్తామని కమిటీ సభ్యులు చెప్పారు. ప్రొగ్రామ్ అధికారులకు స్కానింగ్ సెంటర్ లను విధిగా పర్యవేక్షించాలని – అసిస్టెడ్ రీ ప్రొడక్టివ్ టెక్నాలజీ రేగులేషన్ చట్టం –2021, సరోగసి రేగులేషన్ చట్టం – 2021 ప్రకారం జిల్లాలోని ఫెర్టిలిటీ కేంద్రాలు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ డా.ఎస్.జీవన రాణి గారు ఆదేశించారు. జిల్లా లో క్రొత్తగా ఎం.టి.పి కోసం నమోదు చేసుకున్నసెంటర్ల ఆమోదం కోసం ఎం.టి.పి కమిటీ మెంబర్స్ తో సమావేశం ఏర్పాటు చేయడం అయినది.



ఈ కార్యక్రమం లో డా. కె. రాణి గారు అదనపు జిల్లా వైద్య మరియు రోగ్యశాఖాధికారి, వ్యాధి నిరోధక టీకా అధికారి మరియు పి.సి.పి.ఎన్.డి.టి నోడల్ అడికారి డా. అచ్చుత కుమారి గారు, ఉప జిల్లా వైద్య మరియు రోగ్యశాఖాధికారి డా. ఎన్. సూర్యనారాయణ గారు, డా.జె.సుధ గారు స్త్రీ వైద్య నిపుణులు ఘోషా ఆసుపత్రి, డా. కిషోర్ కుమార్ గారు చిన్న పిల్లల వైద్య నిపుణులు, ఘోషా ఆసుపత్రి డివిజనల్ పి.ఆర్.ఓ యస్ జానకమ్మ గారు శ్రీ జి. చైతన్య గారు నేచర్ డా. వి.వి.బి సుబ్రహ్మణ్యం గారు దర్మరావు గారు, డా. అర్చన గారు, టి. వేంకటేశ్వర రావు గారు జిల్లా పంచాయితీ అధికారి, డా. మధుకర్ రావు గారు, శ్రీమతి చిన్నతల్లి గారు డెమో, శ్రీ ఎస్. రమణ గారు , శ్రీమతి వి. చాముండేశ్వరి గారు, హెల్త్ ఎడ్యుకేటర్, శ్రీ పవన్ ఆశిష్ మోనిటరింగ్ కన్సల్టెంట్ పాల్గొన్నారు.

## మురళి నాయక్ త్యాగధనుడు

# : ఈవినింగ్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు




విజయనగరం : దేశం కోసం ప్రాణాలర్పించిన ఆర్మీ జవాన్,అమరజీవి మురళి నాయక్ గొప్ప త్యాగధనుడని విజయనగరం ఉడా కాలనీ ఈవినింగ్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు జామి అప్పలసూరి అన్నారు. పెహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ తో జరిగిన పోరులో ప్రాణాలను అర్పించిన మురళి నాయక్ ను స్మరించుకుంటూ శనివారం విజయనగరం ఉడా కాలనీ పేజ్- 3 ఈవినింగ్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను చేతబట్టి ర్యాలీని చేపట్టారు.ఈ కార్యక్రమంలో క్లబ్బు వ్యవస్థాపకులు కొత్తలి ఎర్నాయుడు, గౌరవ అధ్యక్షులు గౌరీ ప్రసాద్,చిరంజీవిరావు, ఆదినారాయణ,అప్పలనాయుడు, మోహన్ దత్త, తోష్నివాల క్లబ్ అధ్యక్షులు వెత్స సత్యనారాయణ, ఫ్రెండ్స్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పప్పు విశ్వనాథం, న్యాయవాది నాలుగుస్సెల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పు మనిషితోనా?.. ఏఐతోనా?

ఇప్పుడు ఎక్కడ చూసినా కృత్రిమ మేధ (ఏఐ) గురించే చర్చలు సాగుతున్నాయి. ఏఐతో ఎన్నో ప్రయోజనాలుంటాయని చాలామంది చెబుతుంటే, దానివల్ల మానవాళే ప్రమాదంలో పడుతుందనే వాదనా బలంగానే వినిపిస్తోంది. అయితే, ఏఐ కంటే కూడా మనం ఆందోళన చెందాల్సింది, జాగ్రత్తపడాల్సింది మరొకటుంది. ఇప్పుడు ఎక్కడ చూసినా కృత్రిమ మేధ (ఏఐ) గురించే చర్చలు సాగుతున్నాయి. ఏఐతో ఎన్నో ప్రయోజనాలుంటాయని చాలామంది చెబుతుంటే, దానివల్ల మానవాళే ప్రమాదంలో పడుతుందనే వాదనా బలంగానే వినిపిస్తోంది. అయితే, ఏఐ కంటే కూడా మనం ఆందోళన చెందాల్సింది, జాగ్రత్తపడాల్సింది మరొకటుంది. అదే.. మానవ సహజ మూర?త్వం (నాచురల్ స్టుపిడిటీ)! ఆధునికత, సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ మనిషిలో మూర?త్వమూ పెరుగుతుండటం ఆందోళన చెందాల్సిన పరిణామం! విజ్ఞానం పెంచుకుంటున్న కొద్దీ మానవాళి వివేకాన్ని కోల్పోతోంది. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాలో వచ్చేవాటిని క్రాస్‌చెక్ చేసుకోకుండా నమ్మేసి వెంటనే ఇతరులకు ఫార్వర్డ్ చేయడం, వాటిపై అర్థంపర్థంలేని ఆవేశాన్ని వెళ్లగక్కడం లాంటివన్నీ మన సహజ మూర?త్వానికి నిలువుటద్దాలే! హింస, ఘర్షణలతో లాభం కంటే నష్టమే ఎక్కువని అనుభవమైనా పంథా మారకపోవడం మూర?త్వం కాక మరేంటి? చరిత్రలోకి తొంగిచూస్తే మనిషి బలహీనతలు, నియంత్రణలేని భావోద్వేగాలు, అహంకారం, ద్వేషాలే వినాశకర విద్వేషాలకు యుద్ధాలకు కారణమని అర్థమవుతుంది. మొదటిసారి చేస్తే పొరపాటు! రెండోసారి, మూడోసారీ అదే చేస్తే! చేసిన తప్పు నుంచి నేర్చుకోకుండా, తప్పని తెలిసినా పదేపదే చేయడం, ఒప్పని తెలిసినా చేయకపోవడం.. ఇదేగదా మహాభారతంలో దుర్యోధనుడు ప్రదర్శించిన సహజ మూర?త్వం!

### జాగ్రత్త పడాల్సింది మనమే

భావోద్వేగాలకు బానిసలుగా మారి, ముందస్తు అభిప్రాయాల ప్రభావంతో నిర్ణయాలు తీసుకోవడం పెద్ద అవలక్షణం! నచ్చిన నాయకులు చేస్తున్నది, చెబుతున్నది తప్పయినా, నమ్మిన సిద్ధాంతం ఆచరణలో సత్ఫలితాలు ఇవ్వకపోయినా సమర్థించడం, గుడ్డిగా అనుసరించడం సబబేనా? ఊరంతా అనుకుంటున్నారని నమ్మేయడం, నిజానిజాలు తెలుసుకోకుండా మూకధోరణికి లొంగిపోవడం మనిషిలోని సహజ మూర?త్వానికి నిలువెత్తు నిదర్శనాలు! ఈ ప్రపంచంలో ఉన్నదంతా వైవిధ్యమేనని గుర్తించలేక ఒక మతంకంటే మరో మతం, ఒక జాతికంటే మరో జాతి, ఒక భాషకంటే మరో భాష గొప్పదని అనుకుంటూ రోజురోజుకూ వెనక్కి వెళ్లడం విచారకరం. వ్యాపార ప్రచార మాయలో పడి ముఖం తెల్లగా మారేందుకు, అలా కనిపించేందుకు ఏంటేంటో పూసుకుంటున్నాం! నలుపంటే ఎందుకంత నామోషీ? తన ప్రతిభతో ప్రపంచాన్ని మైమరపించే స్థాయికి ఎదిగిన మైకెల్ జాక్సన్ కూడా ఈ మాయలో పడిపోయాడంటే ఏమనుకోవాలి? పొద్దున్నే లేచి నడవడం ఆరోగ్యానికి మంచిదని తెలుసు. కానీ చేయం! ఏదిపడితే అది తినడం మంచిది కాదని తెలుసు. అయినా వదలం! సెల్‌ఫోన్‌కు బానిస కాకూడదని తెలుసు. చూడకుండా ఉండలేం. ఇవన్నీ సహజ మూర?త్వ ప్రతీకలే! ఏఐ ఆధారిత డ్రైవర్ రహిత కారులో లోపం ఉంటే సాఫ్ట్‌వేర్ సరిచేస్తే సర్దుకుంటుంది. కానీ, ఓ చేతిలో సెల్‌ఫోన్ చూస్తూ మరోచేత్తో డ్రైవింగ్ చేసే మనుషులను ఎలా మార్చగలం? తెలిసీ తప్పులు చేయడం, పక్షపాతం ప్రదర్శించడం మనిషికే చెల్లు! ఏఐ అలా చేయదు. ఏఐ అనేది పూర్తిగా డాటా, ట్రైనింగ్‌పై ఆధారపడింది. ఆ రెండింటినీ మనిషే ఇస్తాడు. మనిషి ఇచ్చే డాటా పక్షపాతంతో నిండినదైనా, అసంపూర్ణమైనా, తప్పు అయినా.. ఏఐ నిర్ణయాలూ తదనుగుణంగానే ఉంటాయి! ఉదాహరణకు.. ఓ మతం గురించో, ఓ ప్రాంతం గురించో తప్పుడు డాటా, తప్పుడు ట్రైనింగ్ ఇస్తే ఏఐ నిర్ణయాలు తప్పుగానే ఉంటాయి. మనిషి మూర?త్వమే ఏఐ మూర?త్వాన్నీ పెంచుతుంది. అందుకే ఏఐ నిర్ణయాలను నమ్మడంలో కూడా మనిషి జాగ్రత్త పడాల్సిందే. చాట్ జీపీటీ, గ్రోక్, డీప్‌సీక్ చెప్పినంత మాత్రాన అంతా సత్యమనుకోవడం మూర?త్వమే. స్వయంగా క్రాస్‌చెక్ చేసుకోకుండా ఏఐ రోగ నిర్ధారణను నమ్మి ఒక డాక్టర్ గుడ్డిగా చికిత్స మొదలు పెడితే ఎలా ఉంటుందో ఊహించుకోండి! ఏఐ అయినా, మరే సాంకేతికత అయినా మానవాళికి విపత్తుగా తయారవుతుందంటే, దానికి కారణం మనిషే! మన ఆలోచనలే! మనిషి బాధ్యత మరిచి దురుద్దేశంతో వ్యవహరిస్తేనే ఏఐ కూడా మూర?ంగా మారుతుంది! కాబట్టి ఏఐ ప్రమాదకరంగా మారడమా, మారకపోవడమా అనేది మనిషి ఆలోచనలపైనే ఆధారపడి ఉంది. మనిషి విలువలకు తిలోదకాలిస్తే, ఏఐ కూడా విలువల్లేకుండా ఉంటుంది. మరి విలువలతో కూడిన ఎథికల్ ఏఐని తయారు చేయాల్సిన బాధ్యత మనిషిపైనే ఉంది. ఏఐ డెవలపర్లు, కంపెనీలు, వినియోగదారులు, ప్రభుత్వాలు సమష్టిగా బాధ్యత తీసుకుంటేనే ఏఐ ప్రమాదకారి కాకుండా ప్రయోజనకారి అవుతుంది! ఏఐకి ఫీడ్ అయ్యే డాటా అంతా మనిషి జీవితమే! ఏఐని ఎంత బాగా వాడుకుంటామనే దానిపైనే మానవాళి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. మన మూర?త్వాన్ని ఏఐకి కూడా ఆపాదిస్తే, అది వెనక్కి తీసుకోలేనంత వినాశకరంగా మారుతుంది. కాబట్టి మనిషి తన తెలివిని నిరూపించుకోవడం కోసం కాకుండా విశ్వం మేలు కోరడమే ఏఐ పరిశోధనల పరమార్థం కావాలి.

### అదీ అసలైన వివేకం

ఆధునిక సాంకేతికతను రూపొందించడానికి మనిషి తరతరాలుగా నిరంతరం తపిస్తూనే ఉన్నాడు. తన తెలివికి పదను పెడుతూనే ఉన్నాడు. కానీ, మానవాళికి నిజంగా మేలు జరగాలంటే.. గతంలో చేసిన తప్పులను అర్థం చేసుకుని, జీవజాలం మేలు కోరడమే అసలైన తెలివి అని మనిషి గుర్తించాలి. తన అధికారం, ఆధిపత్యం లాంటి భౌతిక భావనల నుంచి బయటికొచ్చి, శాంతియుత సమాజం కోసం ఆలోచించడమే నిజమైన జ్ఞానం అని అవగతం చేసుకోవాలి. ఈ భూమ్మీద ఆధిపత్యం తన హక్కు అని భావించకుండా, తానూ అందరిలో ఒకడినని అర్థం చేసుకోవడం అసలైన వివేకమని గుర్తెరగాలి. మనుషులుగా ఎంత ఆధునికంగా, సాంకేతికంగా బలోపేతం అవుతాం అనేకంటే కూడా సాటి మనుషులు, జీవజాలంతో ఎంత సామరస్యంగా సహజీవనం చేస్తామనే దానిపైనే మానవాళి మనుగడ ఆధారపడి ఉంటుంది. దాన్నుంచి దూరమైతే మానవతకే అర్థం లేదు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి

# రూ.14 లక్షల ఆర్థిక సాయాన్ని అందించిన మంత్రి కొండపల్లి

విజయనగరం/ గజపతినగరం: : అనేక రకాలైన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముందున్నారు. ఎంతోమందిని ఆపత్కాలంలో ఆదుకొని అండగా నిలుస్తున్నారు. సి.ఎం సహాయ నిధి నుంచి 15 మంది లబ్ధిదారులకు రూ.14,08,373 విలువైన చెక్కులను శుక్రవారం తమ క్యాంపు కార్యాలయంలో మంత్రి అందజేశారు.

**లబ్ధిదారుల వివరాలు :-**







) బొండపల్లి మండలం, మరువాడ గ్రామానికి చెందిన నిమ్మకాయల అప్పారావు- రూ. 2,03,897. 2) గంట్యాడ మండలం, పీఎస్ఆర్ పురం గ్రామానికి చెందిన చిలకాన బంగారయ్య - రూ. 45,542. 3) బొండపల్లి మండలం, జీపి అగ్రహారం గ్రామానికి చెందిన లోకవరపు భవాని - రూ. 1,50,558. 4) బొండపల్లి మండలం, నెలివాడ గ్రామానికి చెందిన బొద్దాన గౌరీ–రూ.80,750. 5) గంట్యాడ మండలం, తాటిపూడి గ్రామానికి చెందిన అలమండ రమణమ్మ -రూ. 25,655. 6) గజపతినగరం మండలం, కె ఎస్ ఆర్ పురం గ్రామానికి చెందిన ఇజ్జిరోతు రామునాయుడు -రూ. 45,261. 7) గంట్యాడ మండలం, మదనాపురం గ్రామానికి చెందిన వర్రీ స్రవంతి -రూ. 45,610. ) బొండపల్లి మండలం, కొండకిండం గ్రామానికి చెందిన కొండపల్లి దుర్గ ప్రసాద్ - రూ. 55,700. 9) జామి మండలం, జన్నివలస గ్రామానికి చెందిన ఉప్పాడ నరిమ్మ - రూ. 25,437. 10) పూసపాటిరేగ మండలం, కే. అగ్రహారం గ్రామానికి చెందిన మహంతి తాతినాయుడు , - రూ. 32,350. 11) పూసపాటిరేగ మండలం, ఎరుకొండ గ్రామానికి చెందిన కోల పూజిత .. రూ.50,000. 12) విజయనగరం అర్బన్, గంజిపేటకు చెందిన నల్లపురాజు రాధారాణి -రూ. 42,287. 13) యస్. కోట మండలం సంతగౌరమ్మపేట గ్రామానికి చెందిన గొల్లు రమాదేవి - రూ.1,89,847. 14) విజయనగరానికి చెందిన లక్ష్మీకాంత శర్మ -రూ .2,87,050. 15) పూసపాటిరేగ మండలం, కందివలస గ్రామానికి చెందిన పులప నరసింగరావు- రూ .1,28,430.

మొత్తం : రూ.14,08,373.

విపత్కర సమయంలో తమ కుటుంబాలను ఆదుకున్నందుకు మంత్రి శ్రీనివాస్‌కు, ప్రభుత్వానికి ఈ సందర్భంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## సీతమ్ కళాశాలలో కొనసాగుతున్న

# ఎన్‌సిసి వార్షిక శిక్షణా శిబిరం శిక్షణ ముగింపు (ఎటిసి-

విజయనగరం : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతమ్ కళాశాలలో కొనసాగుతున్న ఎన్‌సిసి వార్షిక శిబిరంను క్యాంపు కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపేంద్ర, ఆధ్వర్యంలో క్యాడెట్స్ కి శిక్షణ



ఇవ్వటం జరిగింది. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ అనేది నిజమైన సేవ మరియు సామాజిక బాధ్యత యొక్క నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. ఈ క్యాంపు లో భాగంగా వాలిబాల్, త్రో బాల్, టగ్ ఆఫ్ వార్, 100మీటర్స్, 200మీటర్స్ రన్నింగ్, 400మీటర్స్ రిలే,




డ్రిల్, ఫైరింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు మొదలైనవి క్యాడెట్స్ కి కాంపిటేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు లో భాగంగా ప్రతి రోజు ఆడపిల్లల కోసం ఆరోగ్య సంరక్షణ, యోగ శిక్షణ, మార్షల్ ఆర్ట్స్, కర్ర సాము, సైబర్ సెక్యూరిటీ, ఫైర్ సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనలు మీద అవగాహన కల్పించారు. సాంస్కృతిక కార్యక్రమంకు ముఖ్య అతిధి గా విచ్చేసిన సీతమ్ డైరెక్టర్ డాక్టర్ ఎం. శశిభూషణ రావు మాట్లాడుతూ యన్ సి సి క్యాంపు అనేది నేటి యువతను సన్మార్గం లో నడిపించటానికి ఉపయోగపడుతుందని అన్నారు. కవిత బందారు,రిసోర్స్ పర్సన్, నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజషన్ మాట్లాడుతూ గర్ల్స్ క్యాడెట్స్ సేఫ్టీ ఎంతో ముఖ్యమని చెప్పారు. డాక్టర్ డి వి రామమూర్తి, ప్రిన్సిపాల్, సీతం మాట్లాడుతూ మానవతా సహకారం కోసం ఎన్‌సిసి 2 (ఎ) గర్ల్స్ బెటాలియన్ యొక్క చురుకైన



భాగస్వామ్యం మరియు అంకితభావాన్ని ప్రశంసించారు. డాక్టర్ ఎం. సాయి దేవమణి, ప్రిన్సిపాల్, సత్య డిగ్రీ కళాశాల మాట్లాడుతూ ఈ క్యాంపు ద్వారా క్యాడెట్స్ లో మెంటల్ ఎబిలిటీ, శారీరక దారుఢ్యత పెరుగుతున్నదని చెప్పారు. బి.ఎస్. బోడెలే, సుబేధార్ మేజర్, పరమేశ్వరసింగ్ ఎన్‌సిసి కెప్టెన్ యమ్ . సత్యవేని, యన్ సి సి ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం. వరలక్ష్మి, నాగమణి, అమృత, జయ, కె. సత్యనారాయణ,చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సిఎస్ఓ), థర్డ్ ఆఫీసర్ వెంకట రత్నం, తులసి, సునీత, సంధ్య, రోజా,పి ఐ స్టాఫ్, 600 క్యాడెట్స్ చురుకుగా పాల్గొని క్యాంపు ని విజయవంతంగా ముగించారు.

# జగన్ జైల్లోకి వెళ్లడం ఖాయం..

**అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేష్,**
**గత ప్రభుత్వంలో జగన్ అండ్**
**కో దోచుకున్న ప్రజల సొమ్మును కక్కిస్తాం,**
**దోచుకొని విదేశాలకు పారిపోయిన వారిని వదిలే ప్రసక్తే లేదు,**
**ప్రజా రాజధాని అమరావతి పై**
**జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు,**
**రాజధాని అభివృద్ధి చూసి ఓర్వలేకనే విమర్శలు,**
**ప్రతి నగరంలో ఒక ప్యాలెస్ ను**
**నిర్మించుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి,**
**కేవలం ఇద్దరు ఉండడానికి 500**
**కోట్లతో ఋషికొండలో ప్యాలెస్ నిర్మించారు,**
**సెకీ ఒప్పంద విషయంలో జగన్ రెడ్డి**
**అబద్ధాలుకు హద్దు అదుపు లేదు,**
**ఆపరేషన్ సింధూర్ గురించి మాట్లాడని వ్యక్తి జగన్,**
**,జగన్ మోహన్ రెడ్డికి దేశభక్తి లేదు,**
**కేవలం డబ్బు భక్తి మాత్రమే ఉంది,**
**ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనకాపల్లి**
**పార్లమెంటు సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్,**

అనకాపల్లి, : రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ గారు శనివారం జగన్మోహన్ రెడ్డి ఆరోపణలకు కౌంటర్గా ఢిల్లీలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ గారు మాట్లాడుతూ



మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు వారి అనుచరులు నాయకులు దోచుకున్న ప్రజల సొమ్మును త్వరలోనే కక్కిస్తామని హెచ్చరించారు.చాలామందిని భయపెట్టి డిస్టిలరీలను జగన్ సొంతం చేసుకున్నారని బెదిరింపులకు పాల్పడి నాసిరకం మద్యం అమ్మారని ఆరోపించారు. మద్యం కుంభకోణంలో మాత్రమే కాదు ఇంకా చాలా విషయాల్లో మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.మద్యం విషయంలో సిట్ చాలా విషయాల్లో విచారణ వదిలేసిందని అవసరం అనుకుంటే సిట్‌కు చాలా విషయాలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. మద్యం దుకాణాల్లో పనిచేసే వారికి ఎక్కువ జీతాలు చూపించి అందులో వాటాలను జగన్ అండ్ కో కొట్టేశారని ఆరోపించారు. ఒక విజిల్ బ్లోయర్‌గా సిట్‌కు మద్యం కుంభకోణానికి సంబంధించిన చాలా విషయాలు చెప్పడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. మద్యం కుంభకోణానికి సంబంధించిన సాంకేతిక ఆధారాలు ఉన్నాయని ఎవరూ కూడా తప్పించుకోలేరని తెలిపారు.జగన్ అండ్ కో దోచుకున్న ప్రజల సొమ్ములను కక్కిస్తామని హెచ్చరించారు.మూడు లక్షల ముపై రెండు వేల కోట్లు అప్పు చేశానని జగన్ చెబుతున్నారని అన్నారు.మద్యం కుంభకోణాల్లో విదేశాలకు పారిపోయిన నిందితులను రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చి మరీ అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. మద్యం కుంభకోణంలో జగన్ పాత్రకు సంబంధించిన ఆధారాలు దర్యాప్తు సంస్థలు సేకరిస్తున్నాయని, విచారణ ఎదుర్కొనేందుకు జగన్ సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. రాజధాని నిర్మాణం కోసం 30 నుంచి 40 వేల ఎకరాలు కావాలని గతంలో జగన్ అన్నారని ఎంపీ సీఎం రమేశ్ గుర్తుచేశారు. మరి ఇప్పుడు అమరావతి రాజధాని కోసం 50 వేల ఎకరాలు అవసరమా అని ఎలాప్రశ్నిస్తున్నారని అడిగారు. కొత్త రాజధాని నిర్మాణంలో భాగంగా అన్ని మౌలిక సదుపాయాలు, వసతులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పబ్లిక్ , ప్రైవేటు రంగ సంస్థలతో సహా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. జగన్ తన కోసం రూ. 540కోట్లు పెట్టి విశాఖపట్నంలో రుషికొండపై ప్యాలెస్ కట్టుకున్నారని తాడేపల్లి ప్యాలెస్‌తో పాటు బెంగళూరులో కూడా ప్యాలెస్‌లను ఆయన కట్టుకున్నారని ప్రతి నగరాల్లో ప్యాలెస్ లో నిర్మించారని అన్నారు. అమరావతి రాజధానికి ప్రపంచ స్థాయి గుర్తింపు వస్తుందని ఉద్ఘాటించారు. చాలా విదేశీ కంపెనీలు అక్కడ పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నాయని తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణానికే కాకుండా జగన్ చాలా అడ్డంకులు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు.సెకీ ఒప్పందం విషయంలో జగన్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. పీక్ అవర్లలో విద్యుత్ కోసం చాలా రాష్ట్రాలు యూనిట్‌కు రూ. 12ల వరకు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నాయని, కానీ ఏపీ ప్రభుత్వం మాత్రం రూ.4.60పైసల యూనిట్‌కు కరెంట్‌ను కొంటుందని పేర్కొన్నారు.జగన్ మోహన్ రెడ్డికి దేశభక్తి లేదు,కేవలం డబ్బు భక్తి మాత్రమే ఉందని విమర్శించారు.ఆపరేషన్ సిందూర్ గురించి జగన్ కనీసం ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలియజేసారు.

# యోగాపై శిక్షణ ఇచ్చేందుకు జిల్లాలో 4,400 మంది శిక్షకుల ఎంపిక

**27 నుంచి 31 వరకు గ్రామస్థాయిలో యోగాపై శిక్షణ**
**జిల్లా కేంద్రంలో ప్రతిరోజూ యోగాపై శిక్షణ కార్యక్రమాలు**
**ప్రభుత్వ సిబ్బంది అంతా యోగ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి**
**జిల్లాలో పౌరులను పెద్ద ఎత్తున యోగా కార్యక్రమంలో నమోదు చేయాలి**
**జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్**

విజయనగరం, : జిల్లాలో నెలరోజుల పాటు నిర్వహించనున్న యోగాంధ్ర-25 కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయిలో యోగాసనాలపై శిక్షణ ఇచ్చేందుకు 4,400 మందిని వెంటనే గుర్తించాలని జాయింట్ కలెక్టర్, యోగాంధ్ర జిల్లా ప్రత్యేక అధికారి ఎస్.సేతుమాధవన్ ఎంపిడిఓలను ఆదేశించారు. వారందరికీ 27 నుంచి 31వ తేదీ వరకు మాస్టర్ శిక్షకుల ద్వారా ఆయా మండలాల్లో శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. ఒక్కో గ్రామ సచివాలయం పరిధిలో ఏడుగురు యోగ శిక్షకులను గుర్తించి వెంటనే వారి పేర్లు ఆన్‌లైన్ లో నమోదు చేయించాలన్నారు. మండలంలో గుర్తించిన యోగ శిక్షకులకు శిక్షణ ఇచ్చేందుకు ఒక్కో మండలానికి ఇద్దరు మాస్టర్ ట్రెయినర్లను కేటాయిస్తామని, వారి ద్వారా శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ శనివారం జిల్లా అధికారులు, ఈ కార్యక్రమ నిర్వాహక కమిటీ సభ్యులు, ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్లతో ఆన్ లైన్ సమావేశంలో సమీక్షించారు. ఐదు రోజుల శిక్షణ పూర్తిచేసుకున్న గ్రామస్థాయి శిక్షకులకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగ ద్వారా సర్టిఫికెట్లు కూడా అందజేస్తామన్నారు. వీరంతా గ్రామస్థాయిలో




యోగాపై శిక్షణ ఇవ్వాల్సి వుంటుందన్నారు. నగరంలోని పౌరులతో సోమవారం నుంచి ప్రతిరోజూ యోగాసనాలు వేయించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు జాయింట్ కలెక్టర్ చెప్పారు. నగరంలోని పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద సోమ, మంగళ వారాల్లో ఉదయం 6 నుంచి 8 గంటల వరకు యీ కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు చేస్తామని కమిషనర్ నల్లనయ్య తెలిపారు. జిల్లాలోని నాలుగు పర్యాటక ప్రదేశాల్లో ఈనెల 30వ తేదీన యోగాంధ్రలో భాగంగా యోగాసనాలు నిర్వహించే కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా పర్యాటక అధికారిని జె.సి. ఆదేశించారు. జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున ప్రజానీకం యోగ పోర్టల్ ద్వారా నమోదు చేసుకునేలా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తమ శాఖల పరిధిలోని సిబ్బంది అంతా ఇందులో నమోదయ్యేలా చర్యలు చేపట్టడంతోపాటు ఆయా శాఖల పరిధిలో వుండే వివిధ వర్గాల ప్రజానీకంతో ఇందులో నమోదు చేయించేలా చొరవ చూపాలన్నారు. నమోదైన వారంతా యోగా దినోత్సవం నాడు తప్పనిసరిగా యీ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. జారీ జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ, విజయనగరం

# జర్నలిస్టుల పిల్లల ఫీజుకు వాసుపల్లి రూ.10,000సాయం

**మీడియాకిచ్చిన హామీలు అమలు చేయాలి**

**మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**



విశాఖపట్నం :: మైనార్టీ వర్గానికి చెందిన ప్రజా ఫోకస్ రిపోర్టర్ భాష కుమార్తె కళాశాల ఫీజు నిమిత్తం రూ.5000లు, మరొక ప్రముఖ జర్నలిస్టుకి రూ.5000లు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ సహాయం అందజేశారు. ఆశీలమెట్ట దక్షణ వైసిపి పార్టీ కార్యాలయంలో సొంత నిధులతో రూ.10,000ల మొత్తాన్ని ఆర్థిక సాయం చేశారు. జర్నలిస్టుల కోసం వాసుపల్లి గణేష్ కుమార్ అందిస్తున్న సహాయ సహకారాలు పట్ల ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వేత్తగా పిల్లల ఉన్నత చదువులు అభ్యసించాలని వారి విద్య కోసం తోచిన ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. సమాజ శ్రేయస్సు కోరుతూ నిరంతరం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు చాలీచాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వారికి కనీసం అక్రిడేషన్ లాంటి గుర్తింపు కార్డులు కూడా ఇవ్వలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పాత్రికేయులకు ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికల ముందు జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని వాసుపల్లి కోరారు. లేని పక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని వాసుపల్లి తెలిపారు. కార్యక్రమంలో 30వ వార్డ్ అధ్యక్షుడు దశమంతల మాణిక్యాలరావు, సౌత్ బూత్ కమిటీ 39 వ వార్డు అధ్యక్షులు ముజుబ్ ఖాన్, చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని కమిషనర్..లక్ష్మి కాంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో : తెలంగాణ పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని లక్ష్మీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యక్తులు ఇష్టానుసారంగా రోడ్లు వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సర్వేనెంబర్ 25/1 లో పెరుమోళ్ళకుంట నుంచి నాదం చెరువు పోయే ఫీడర్ చానల్ కు జక్క వెంకట్ రెడ్డి అనే బిల్డర్ నీళ్ల పోయే దారిలో 10 ఫీట్ల హైట్ రోడ్డు వేస్తూ రైతులకు ఇబ్బందికి గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై ఎన్నిసార్లు కమిషనర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన తర్వాత పనులు స్పీడుగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ లో ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రైతులకు మంచి చేయాలని తెలిపారు....



# బ్లడ్ ప్రెషర్ పై అవగాహన రాలి.

డాక్టర్ పి. జగదీష్




జియ్యమ్మవలస/ : పార్వతీపురంమన్యం జిల్లామే24 జియ్యమ్మవలస లో ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది. ఆధ్వర్యంలో శనివారం బ్లడ్ ప్రెషర్ అవగాహన రాలి చేపట్టారు. అలాగే డాక్టర్ పి జగదీష్ మాట్లాడుతూ అధిక రక్తపోటు అనేది శరీర ధమనులపై ప్రభావం చూపే ఒక సాధారణ పరిస్థితి దీనిని రక్తపోటు కూడా అంటారు. అలాగే ఆరోగ్యకరమైన జీవన శైలి అలవాటు ధూమపానం మానేయడం వ్యాయాయ%శీ% చేయడం బాగా తినడం వంటివి అధిక రక్తపోటును నివారించడానికి చికిత్స చేయడానికి సహాయపడతాయి అని ఆయన అన్నారు. అధిక రక్తపోటు ఉన్న కొంతమందికి ఇవి ఉండవచ్చు. తలనొప్పి. శ్వాసఆడకపోవుట. ముక్కు నుండి రక్తం కరాడం.అన్నారు. ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా హాస్పిటల్ కి వచ్చి రక్తపోటు పర్య వేక్షించుకోవాలని ఆయన అన్నారు.స్ట్రోక్, గుండెపోటు ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. రక్తపోటు ర్యాలీలో ప్రజలకు అధిక రక్తపోటు గురించి, దాని లక్షణాలు, కారణాలు చికిత్స గురించి అవగాహన కల్పించడమే లక్ష్యం. ఆయన అన్నారు. అధిక రక్తపోటు ర్యాలీ యొక్క ప్రాముఖ్యత:

**ప్రజల్లో అవగాహన:**

అధిక రక్తపోటు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా, వారు వారి రక్తపోటును తనిఖీ చేయమని ప్రోత్సహించబడతారు వారి ఆరోగ్యానికి గల ప్రమాదాన్ని అంచనా వేయగలుగుతారు.

**ప్రమాదం యొక్క గుర్తింపు:**

అధిక రక్తపోటు లక్షణాలు ఏమిటో తెలుసుకోవడం ద్వారా, ప్రజలు వారి రక్తపోటును తనిఖీ చేయాలని అవసరమైనప్పుడు వైద్య చికిత్స పొందాలని ఆయన తెలిపారు.

రక్తపోటు ర్యాలీలు అధిక రక్తపోటును నియంత్రించటానికి చికిత్సకు ప్రోత్సాహం అందిస్తాయి.

**ప్రజారోగ్యానికి సహకరించడం:**

అధిక రక్తపోటు గురించి అవగాహన కల్పించడం ద్వారా, ప్రజారోగ్యానికి సహకరించడం సాధ్యమవుతుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ హైమావతి. హెచ్ ఈ లక్ష్మీకాంతం. హెచ్ ఎస్ శ్రీనివాసరావు. స్టాఫ్ నర్స్ రత్నం. హెల్త్ అసిస్టెంట్ జి రాజేష్. వి భూషణ్. ఆశాలుపాల్గొన్నారు.

# అవంతి కళాశాలలో యోగా శిక్షణ తరగతులు




తగరపువలస అవంతి కళాశాలలో జె.ఎన్.టి.యు, గురజాడ విజయనగరం వారు సూచనలు మేరకు అంతర్జాతీ య యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెలరోజుల పాటు, ప్రతిరోజు కళాశాలలో అధ్యాపకులకు, ఇతర సిబ్బందికి మరియు విద్యార్థులకు యోగా శిక్షణ తరగతులను నిర్వహించనున్నారు. మొదటిరోజు యోగా తరగతులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ గారు ఆధ్వర్యంలో విజయ వంతంగా నిర్వహించారు. ఈ యోగా శిక్షణ కార్యక్రమంలో అధ్యాపకులు, ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం థీమ్ గా యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ ను గుర్తు చేసుకున్నారు సంపూర్ణమైన, ఆరోగ్యవంతమైన జీవితానికి యోగ ఒక ఔషదం అని కొనియాడారు . ఈ కార్యక్రమము ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ గారు, డా. షరీఫ్ గారు, చిన్నయ్య గారు, కనక మహాలక్ష్మి గారు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక పరిపుష్టి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

**ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు**



చోడవరం, : చోడవరం నియోజకవర్గం లో రావికమతం, వడ్డాది, బుచ్చయ్యపేట నియోజకవర్గ కేంద్రం చోడవరం మండలంలోని 32 గ్రామాల్లో దుడ్డు వీధి శ్రీ నూకంబికా కళ్యాణ మండపం లో ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలను శనివారం చోడవరం శాసనసభ్యులు కెఎస్ఎన్ఎస్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం, మహిళల్లో ఆత్మగౌరవం ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం కూటమి ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మహిళల్లో నైపుణ్యాభివృద్ధి ని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజూ క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, మహిళలు స్వయం శక్తితో ఉపాధిని సంపాదించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుంది ఈ అవకాశాలను ఉపయోగించుకొని కుటుంబా ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జయంతిని తెలుగువారి ఆత్మగౌరవ దినోత్సవంగా ప్రకటించాలి

ఇకపై ప్రజల కోసం పూర్తిగా పనిచేస్తా...

తెలుగు శక్తి పంథా మారుస్తా

27న బొబ్బిలిపులి ఆడియో విడుదల

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ నిలబడితే.. తెలుగుజాతి ప్రతిష్టని ప్రపంచ స్థాయికి చంద్రబాబు తీసుకెళ్లారు

- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్




విశాఖపట్నం : : ఎన్టీఆర్ జయంతిని "తెలుగువారి ఆత్మగౌరవ దినోత్సవంగా" ప్రకటించాలని, ప్రభుత్వం పరంగా దీనిని నిర్వహించాలని, దీనిపై ప్రభుత్వం సోమవారం లోగా జీఓ విడుదల చేయాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఏ జిల్లా మహానాడులోను దీనిపై తీర్మానం చేయలేదన్నారు. ఈ ఏడాది అయినా ప్రకటించాలని బి.వి.రామ్ కోరారు. ఇది తెలుగు ప్రజల అందరి కోరికని తెలిపారు. శనివారం హోటల్ మేఘాలయ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను ఎన్టీఆర్ వీరాభిమానినని, అదేవిధంగా చంద్రబాబు అంటే కూడా తనకు గౌరవం ఉందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ నిలబడితే, తెలుగుజాతి ప్రతిష్టని ప్రపంచస్థాయికి చంద్రబాబు తీసుకెళ్లారన్నారు.ఇకపై ప్రజల కోసం పూర్తిగా పనిచేస్తాను, తన పంథా మారుస్తానని, కొత్త బి.వి.రామ్ ని ఇకపై చూస్తారన్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ఉంటుందన్నారు. 1982లో తెలుగు వారిని మద్రాసీ అని, ఇడ్లీ సాంబార్ అని హేళనచేసేవారన్నారు. అది చూసి భరించలేక ఎన్టీర్ పార్టీ పెట్టి మాకు తెలుగుజాతి ఉంది , ప్రత్యేక రాష్ట్రం ఉందని ఇందిరాగాంధీ ని ఎదిరించి తెలుగువారి పౌరుషాన్ని అనాడే చాటారు. ఇప్పటికీ ఆయన్ని పార్టీలకు అతీతంగా గౌరవిస్తారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆత్మగౌరవ దినోత్సవం పాటిస్తే తెలుగువారి గౌరవం మరింత పెంచినట్లు అవుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**27న బొబ్బిలిపులి ఆడియో విడుదల**

ఈనెల 27న బొబ్బిలిపులి ఆడియో విడుదల ఉదయం 9 గంటలకు ఉంటుందని, ఈ సందర్భంగా ప్రకటించారు. అన్యాయాన్ని సహించదు, అక్రమాలను ఒప్పుకోదు, ఎదుటి వారు ఎవరైనా ప్రశ్నిస్తూ ముందుకు కదులుతానని బి.వి.రామ్ ప్రకటించారు. ప్రజా ప్రగతి కొరకే నా ఈ పోరాటం, వంద మంది దాడి తో బి.వి.రామ్ ని హతమార్చారు. ఈ కొత్త బి.వి.రామ్ ప్రజలకు అన్నగా, తమ్ముడి, ప్రతి ఇంటి పెద్ద కొడుకుగా, మానవుడిగా "బొబ్బిలిపులి" ఎన్టీఆర్ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.

# కూకట్ పల్లిలో ప్రెస్ క్లబ్ స్థలం మరియు నిర్మాణం కొరకు శేరి సతీష్ రెడ్డికి వినతి పత్రం

**అందజేసిన కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య**



కూకట్ పల్లి : కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలం మరియు నిర్మాణం కొరకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని,శనివారం రోజు ఉదయం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డికి కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకుని జర్నలిస్టులకు అందుబాటులోకి వెంటనే తీసుకువస్తానని,అలాగే జర్నలిస్టులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడంతో పాటు హెల్త్ కార్డులు,ఇన్సూరెన్స్ అందిస్తామని,సమాజంలో జర్నలిస్టులు గౌరవప్రదంగా జీవించేలా చర్యలూ తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పీ.వీ నాగరాజు,అడ్వైజర్ బి. కిషోర్ చారి, కో-ఆర్డినేటర్ ఎం.కళ్యాణ్ చక్రవర్తి, కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,వి.సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. లక్ష్మి, కల్చరల్ సెక్రటరీ కాసాని రంజిత్ కుమార్, ఈసీ మెంబర్ రవీందర్ రెడ్డి, వీర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన లబ్ధిదారులకు మొండి చెయ్యి..!!

**రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, అక్రమార్కులకు స సకల సౌకర్యాలు!**



గిరిజన రైతులకు న్యాయం చేయాలి రావికమతం,: రావికమతం మండలంలోని కవగుంట గ్రామంలో జరిగిన రి సర్వేలో రద్దు పరిచిన గిరిజన రైతులకు పట్టా, పాస్ పుస్తకాలను పునరుద్ధరించి తమకు న్యాయం కల్పించాలని బాధిత రైతులు సమాల కళ్యాణం, రోబ్బా వరహాలు దొర, సమాల శంకర్రావు, రోబ్బ దేవుళ్ళు, రబ్బ నాగరాజు, తదితర గిరిజన రైతులందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులందరూ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. గతంలో ప్రభుత్వం మాకు పట్టాలు, పాసుపుస్తకాలు,ఆన్లైన్ కూడా ప్రభుత్వం ఇచ్చి ఉన్నదన్నారు. వాటిని బేకాతర చేస్తూ రెవెన్యూ, సర్వే సిబ్బంది తమ పేర్లను తొలగించి, ప్రభుత్వ గయాలు భూమిగా చూపించడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేరున ఆన్లైన్, పాస్ పుస్తకాలు చేసి ఇవ్వడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి కుటుంబ సభ్యుల పేరున రెవెన్యూ సిబ్బంది నమోదు చేసిన భూమికి గతంలో పట్టా కానీ, ఆన్లైన్ కానీ ఏమీ లేదన్నారు. అటువంటి ప్రభుత్వ భూమికి ఇవేమీ లేకుండా ఏ రకంగా ఆన్లైన్ పాస్ పుస్తకాలు చేస్తారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ తమ భూమికి ప్రభుత్వ గయాలు భూమిగా ఏ విధంగా చూపిస్తారని వారు ఆరోపిస్తున్నారు. తక్షణమే తమకు ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు పాస్ పుస్తకాలు ఆధారంగా కొత్త పాస్ పుస్తకాలను అందజేయాలని, పేరున ఆన్లైన్ నమోదు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తమకు అన్ని హక్కులు కల్పించిన తమకు ఇలా చేయడానికి గల కారణం ఏమిటో రెవెన్యూ సిబ్బంది తక్షణమే తెలియపరచాలన్నారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లడానికి ఎట్టి పరిస్థితుల్లో వెనకాడబోమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రీ సర్వేలో జరిగిన అనేక అక్రమాలు, తప్పుతాడకులకు సంబంధించి రెవెన్యూ సదస్సులలో ఫిర్యాదు చేసుకున్నప్పటికీ నేటి వరకు వాటికి పరిష్కారం దొరకకపోవడం చాలా దారుణమని గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ఎర్నిమాంబ అమ్మవారి దేవాలయంలో అన్నసమారాధన - ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం : జ్ఞానాపురంలో శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి జాతర మహోత్సవము లలో బాగంగా ఈరోజు జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ అమ్మవారి అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి అన్న ప్రసాద నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్న ప్రసాద కౌంటర్ ప్రారంభించి, అన్న ప్రసాదాన్ని భక్తులకు కాసేపు వడ్డించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సురేష్ బాబు, స్థానిక టిడిపి, బిజెపి, జనసేన పెద్దలు జెర్రిపోతుల ప్రసాద్, సతీష్, ఆంథోనీ శేఖర్, మధు, రమణ, గణేష్, సునీత, శ్రీను, శ్రీధర్, ఆలయ అర్చకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం..

**ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు**

చోడవరం / రావికమతం,: మండలంలోని కొత్తకోట గ్రామంలో బీసీ బాయ్స్ హాస్టల్ లో శనివారం ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలను చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు ప్రారంభించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం, మహిళల్లో ఆత్మగౌరవం ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం కూటమి ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది... మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మహిళల్లో నైపుణ్యాభివృద్ధి ని పెంచే దిశగా కృషి చేస్తుంది. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజూ క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, మహిళలు స్వయం శక్తితో ఉపాధిని సంపాదించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుంది ఈ అవకాశాలను ఉపయోగించుకొని కుటుంబా ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజాన కొండ నాయుడు, అధికారులు మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.





# 20సూత్రాలు పై చర్చ.



అనకాపల్లి, : ఉదయం 9 గంటలకు, 20 సూత్రాల అమలు కార్యక్రమం స్టేట్ చైర్మన్ లంకా. దినకర్ బీజేపీ అనకాపల్లి జిల్లా కార్యాలయం కు విచ్చేసి, జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, జిల్లా కోర్ కమిటీ మరియూ జిల్లా %=న్ప్రఖు% కారులు, అసెంబ్లీ కన్వీనర్ లతో సంభాషించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికీ ప్రియ ప్రధాని వికశిత భారత్ కల సాకారమయ్యేందుకు ఈ 20 సూత్రాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియజేసారు. అలానే ఈ కార్యక్రమం పేరు వికసిత భారత్ ప్రయోజిత కార్యక్రమం గా మార్చబోతున్నట్టు తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నగంటి అప్పారావు, ఈర్లే శ్రీరామమూర్తి, సీనియర్ నాయకులు పుట్టా గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 45 సంవత్సరాలు దాటిన పోలీస్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్,



అనకాపల్లి : (విశాఖ, వెంకోజీ పాలెం), మే 24: పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, 45 సంవత్సరాల పైబడి ఉన్న సుమారు 750 మంది పోలీసు సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా పోలీసు శాఖ ప్రకటించింది. పని ఒత్తిడితో పాటు శారీరక మానసిక ప్రయాసలకు లోనవుతున్న సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ ఆసుపత్రిలో 13 రకాల పరీక్షలు గుండె, కిడ్నీ, మహిళలకు మామోగ్రఫీ తదితర ఖరీదైన పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు. విశాఖపట్నం, వేంకోజిపాలెంలో ఉన్న మెడికవర్ హాస్పిటల్ మరియు అచ్యుతాపురం చెందిన ఋషిల్ డెకర్స్ లిమిటెడ్ వారి సహకారంతో ఈ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు మే 24, 2025 నుండి ప్రారంభమవుతాయి. ప్రతి రోజు 50 మంది చొప్పున పరీక్షలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పోలీసుల శ్రేయస్సు కోసం ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు అత్యంత అవసరం. అనకాపల్లి ఎస్పీ ని, ఋషిల్ డెకర్ లిమిటెడ్ ప్రతినిధులను, మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను" అని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, పోషకాహారం, మితాహారం, వ్యాయామం, మరియు సానుకూల దృక్పథంతో జీవించాలని డీఐజీ సూచించారు. కుటుంబాలకు మీరు ఆశ్రయంగా ఉన్నందున, మీ ఆరోగ్యం మీద మీరు జాగ్రత్త వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఋషిల్ డెకర్ లిమిటెడ్ ప్రతినిధి, మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం, అనకాపల్లి జిల్లా సివిల్ మరియు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రారంభ రోజు 50 మంది సిబ్బందికి విజయవంతంగా పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి, జిల్లా ఎస్పీ తో పాటు మెడికవర్ సెంట్రల్ హెడ్ డాక్టర్ సిహెచ్.అరుణ్ కుమార్, ఋషిల్ డెకర్ లిమిటెడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఏ.కె.రాయ్, అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, డి.టి.సీ డీఎస్పీ బి.మోహనరావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, బాల సూర్యారావు, అప్పలనాయుడు, నరసింగరావు, రామకృష్ణ, మన్మధరావు, ఎస్సైలు ఆదినారాయణ, విశ్వనాథం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# యోగా మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ,



అనకాపల్లి : అంతర్జాతీయ యోగా దినోత్సవ%శీ% పురస్కరించుకొని యోగాంధ్ర- 2025 కార్యక్రమంలో భాగంగా 24, 25 తేది లలో వందమంది మాస్టర్ ట్రైనర్లకు యోగా శిక్షణ అందించనున్ననట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. మే 24వ తేది శనివారం ఉదయం 7:00 గంటల నుండి స్థానిక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు. మే 24, 25 తేదీల్లో శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని, మాస్టర్ ట్రైనర్లు తదుపరి మండలాల్లో షెడ్యూల్ ప్రకారం యోగ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేశారు. ప్రజలందరూ యోగాంధ్ర-2025 కార్యక్రమంలో పాల్గొనాలని, యోగాంధ్ర యాప్ నందు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

# డీలర్ వ్యవస్థ పై ఎండియు వ్యవస్థ ఆధిపత్యాన్ని కృకటి వేళ్లతో పెకలించిన కూటమి ప్రభుత్వం




అనకాపల్లి, :: 20-1-2021 వరకు సాఫీగా సాగుతున్న డీలర్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం కార్యకర్తలకు ఉపాధి కల్పించాలనే దురుద్దేశంతో డీలర్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎండియు వ్యవస్థ ద్వారా రేషన్ మాఫియా బాగా పెరిగిందని గమనించిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులైనా కొణతాల రామకృష్ణ అసెంబ్లీ సాక్షిగా డీలర్ వ్యవస్తే బాగుందని గుర్తించి మరల వారికి అప్పజెప్పితే ప్రజలకు సకాలంలో రేషన్ సరుకులు అందుతాయని కూటమి ప్రభుత్వానికి సూచించారు. వెంటనే స్పందించి జూన్ 1 నుంచి రేషన్ దుకాణం ద్వారా డెలివరీ చేయాలని ప్రకటించినందుకు రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి లోకేష్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ,%వీూ% ఎంపీ సీఎం రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా శనివారం రింగ్ రోడ్ లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , మరియు అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బీమరశెట్టి రామ్కీ, మాజీఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ యూనియన్ నాయకులు కడిమిశెట్టి గాంధీ, దాడి రమణ, పెంటకోట నాయుడు , దయాల్ రాజు, కరణం శ్రీను, కొణతాల బుజ్జి, కాశి విశ్వనాథం, చింతల సత్తిబాబు పాల్గొన్నారు

# తమన్నా చుట్టూ ముదురుతున్న వివాదం





హీరోయిన్‌గా క్రేజ్ తగ్గిపోవడంతో తమన్నా ఇప్పుడు ప్రత్యేక ఐటమ్ నంబర్లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. సినిమాల కంటే వీటి ద్వారానే భారీగా అందుతుండటంతో మిల్కీ బ్యూటీ గత కొంత కాలంగా వీటికే పరిమితమవుతూ వస్తోంది. హీరోయిన్‌గా క్రేజ్ తగ్గిపోవడంతో తమన్నా ఇప్పుడు ప్రత్యేక ఐటమ్ నంబర్లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. సినిమాల కంటే వీటి ద్వారానే భారీగా అందుతుండటంతో మిల్కీ బ్యూటీ గత కొంత కాలంగా వీటికే పరిమితమవుతూ వస్తోంది. క్రేజీ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేస్తూ అప్పుడప్పుడు వివాదాస్పద ఓటీటీల్లోనూ మెరుస్తూ వైరల్ అవుతున్న తమన్నా చుట్టూ ఇప్పుడు కొత్త వివాదం మొదలైంది. దీని కారణంగా తను అందుకున్న భారీ మొత్తాన్నితిరిగి చెల్లించాలనే భయం తనని ఇప్పుడు వెంటాడుతోంది. వివరాల్లోకి వెళితే..కన్నడ నాట పాపులర్ అయిన సోప్ మైసూర్ సాండల్. గత కొన్ని దశాబ్దాలుగా కష్టమర్ల నమ్మకాన్ని సొంతం చేసుకుని దక్షిణాది రాష్ట్రాల్లో అత్యధికంగా సేల్ అవుతోంది. దీన్ని ప్రభుత్వమే నిర్వహిస్తోంది. ప్రభుత్వ ఆధీనంలో గత కొన్ని దశాబ్దాలుగా సాఫీగా సాగుతున్న మైసూర్ సాండల్ అమ్మకాలని ఉత్తరాదిలోనూ పెంచాలని, ఈ సోప్‌ను ఉత్తరాది వారికి కూడా చేరువ చేయాలని కర్ణాటక ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. - 'కన్నప్ప' ఆలస్యంకు అదన్నమాట కారణం..! అందులో భాగంగానే మైసూర్ సాండల్‌ను ఉత్తరాదిలో ప్రమోట్ చేయడం కోసం బ్రాండ్ అంబాసిడర్‌గా మిల్కీ బ్యూటీ తమన్నాని ఎంచుకుంది. ఇందు కోసం తనకు రూ.6.20 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇదే ఇప్పుడు కన్నడ నాట ప్రధాన సమస్యగా మారింది. దీనిపై వివిధ పార్టీల వారు, ప్రజా సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ తమన్నాని బ్రాండ్ అంబాసిడర్‌గా తొలగించాల్సిందేనని పట్టుబడుతున్నాయి. కానీ తమన్నా మాత్రం పెద్ద డీల్ కావడంతో ఇది చేజారి పోతే ఎలా అని మథీలవుతోందట. కానీ కన్నడ సంఘాలు మాత్రం తమన్నాని బ్రాండ్ అంబాసిడర్‌గా ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించేది లేదని ఫైట్ చేస్తున్నారు. అక్కడ లోకల్ పీలింగ్ పీక్స్‌కు చేరడం వల్లే తమన్నాని తప్పించాలని కోరుతున్నట్టుగా తెలుస్తోంది. రెండు మూడు సినిమాలకు వచ్చే డబ్బు ఈ ఒక్క డీల్‌కే వస్తుండటంతో ఎక్కడ డీల్ క్యాన్సిల్ అవుతుందోనని తమన్నా టెన్షన్ పడుతోందట.



## కసి కసిగా చూస్తూ..
# డస్కీ లుక్‌లో హీటెక్కిస్తున్న అనసూయ!






గ్లామర్ బ్యూటీ, జబర్దస్త ద్వారా మంచి ఫేమ్ తెచ్చుకున్న ముద్దుగుమ్మ అనసూయ తాజాగా చీరకట్టులో డస్కీలుక్‌లో దర్శనం ఇచ్చింది. కసి కసిగా చూస్తూ తన అందంతో కుర్రకారు మదిని దోచేస్తున్నాడు.దప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి. అందాల ముద్దుగుమ్మ అనసూయ భరద్వాజ్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు.జబర్దస్త్ షోలో యాంకరింగ్ చేస్తూ యాంకర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. అంతే కాకుండా తన అందం, అభినయంతో యూత్‌లో మంచి క్రేజ్ సొతం చేసుకుంది. నటిగా తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అనసూయ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ మనసులో ఏదీ దాచుకోకుండా ఓపెన్‌గా చెప్పేస్తుంటుంది. కొన్నిసార్లు ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చేసిన పోస్టులు కాంట్రవర్సీ కూడా అయ్యాయి. అలా ప్రతీది కుండలు బద్ధలు కొట్టినట్లు చెప్పడం ఈ అమ్మడుకు చాలా అలవాటు ఇక జబర్దస్త్ ద్వారా మంచి ఫేమ్ తెచ్చుకున్న ఈ చిన్నది సిల్వర్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇచ్చి తన నటనతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. సోగ్గాడే చిన్నినాయన లో చిన్న పాత్రలో మెరిసిన ఈ ముద్దుగుమ్మ రంగస్థలం లో రంగమ్మత్త పాత్ర ద్వారా తన నటనతో విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకుంది. ఇక ఈ మూవీ తర్వాత అనసూయకు ఆఫర్స్ క్యూ కట్టాయనే చెప్పాలి. దీని తర్వాత చాలా ల్లో నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. పుష్ప లో కూడా దాక్షాయణి పాత్రలో తన విలనిజంతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ప్రస్తుతం పలు భాషల్లో ల్లో నటిస్తుంది.అంతే కాకుండా తెలుగులో పలు షోల్లో జడ్జ్‌గా చేస్తూ అభిమానులను ఎంటర్టైన్ చేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ మధ్య పూజలు, వ్రతాలు చేస్తూ చాలా బిజీ అయిపోయంది. కాగా, తాజాగా ఈ చిన్నది బ్లాక్ కలర్ చీరలో డస్కీ లుక్‌లో దర్శనం ఇచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి.



## మీ మనస్తత్వం ఎల్లప్పుడూ మిగతావన్నీ నిర్మించే
# ప్రాథమిక పునాదిగా ఉంటుంది..



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ మనందరికీ సుపరిచితమే. ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే ఈ భామ మంచి స్టార్ డమ్ తెచ్చుకుంది. అంతేకాకుండా తన అందం, అభినయంతో ప్రేక్షకుల మనసులు కూడా గెలుచుకుంది. అయితే అప్పట్లో దాదాపు స్టార్ హీరోలందరి సరసన నటించి టాలీవుడ్‌ను ఓ ఊపు ఊపిన ఈ అమ్మడు.. గత కొన్ని నెలలుగా ఇండస్ట్రీకి దూరమయ్యింది. ఏమైందో ఏమో కానీ అవకాశాలు రావట్లేదు.ద 'ఇక నో మోర్ డిస్కషన్స్'.. నిర్మాతలకు భారీ షాకిచ్చిన డిప్యూటీ పవన్ ఇక ఈ భామ పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే.. కెరీర్ మంచి పీక్స్‌లో ఉన్నప్పుడే జాకీ భగ్నాని తో ప్రేమలో పడి షికార్లు చేసింది. ఇక గతేడాది అతనితో వివాహ బంధంలోకి అడుగు పెట్టింది. ప్రస్తుతం తన భర్తతో ఎంజాయ్ చేస్తూ.. వాటిని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ ముద్దుగుమ్మ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. - ఇటాలియన్ విహారయాత్రలో ఎంజాయ్ చేస్తోన్న ప్రముఖ నటి..ఎద-థైస్ అందాలతో కాకరేపుతోందిగా! తాజాగా రకుల్ తన ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో ఓ కోట్‌ని పోస్ట్ చేసింది. 'మీ మనస్తత్వం ఎల్లప్పుడూ మిగతావన్నీ నిర్మించే ప్రాథమిక పునాదిగా ఉంటుంది' అని ఉన్న కోట్‌ను షేర్ చేస్తూ మనస్తత్వాన్ని నియంత్రించుకోండి, ఫలితాన్ని నియంత్రించండి అనే క్యాప్షన్ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com